మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

శనివారం 12-09-2026
పేజీలు: 8 వెల: రూ.2/-

సంపుటి:5 సంచిక 283

**Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District**



## విలేకరులు కావలెను





తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

**8500066609**


## ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో
# బ్రిక్స్ దూకుడు

- భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం
- 4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ
- ప్రపంచ జనాభాలో దాదాపు సగం
- ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా
- వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు
- బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోడీ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి దూసుకెళ్తోంది. 4 దేశాలతో మొదలైన ఈ వేదిక నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరించి.. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి, ప్రపంచ ఎగుమతుల్లో 24 శాతం వాటాకు ప్రతినిధిగా నిలిచింది. ఈ నేపథ్యంలో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసుల రంగాల్లో భారత్‌కు కొత్త అవకాశాలు తెరుచుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.







### భూకంపాన్ని సృష్టించిన
## ఇజ్రాయెల్..

- హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం
- బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు
- భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు
- దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం
- అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి
- భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత
- దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు
- ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్



## టీచర్ల జోలికొస్తే చర్యలు తప్పవు

- డీఎస్సీపై విషం కక్కుతున్న జగన్
- జగన్‌కు డీఎస్సీ.. ఏపీపీఎస్సీ తేడా తెలుసా..?
- ఐదేళ్లలో టీచర్ పోస్టులు భర్తీ చేయలేదు..!
- మా ప్రభుత్వం వచ్చాక 16 వేల పోస్టులు భర్తీ చేశాం: లోకేష్
- ఏటా 3 వేల డీఎస్సీ పోస్టులు..!
- ఐదేళ్లలో 30 వేల టీచర్ల భర్తీకి లోకేష్ హామీ

**అమరావతి:**
డీఎస్సీ నియామకాల వ్యవహారంపై వైఎస్సార్సీపీ, కూటమి ప్రభుత్వ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. డీఎస్సీ ప్రక్రియపై మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలపై మంత్రి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా కూడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ ప్రక్రియపై జగన్ విషం కక్కడం బాధాకరమని మండిపడ్డారు. ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదని లోకేష్ హెచ్చరించారు. టీచర్ల జోలికి వస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువత కష్టాలను ప్రత్యక్షంగా

-మిగతా 3 లో

## శతాబ్దం కాలం నాటి
# భూ సమస్యలకు చెక్

**పతి 15 రోజులకు ఓ ప్రధాన సమస్యను ఎంచుకుని పరిష్కరించండి**

- రెవెన్యూ శాఖలో అవినీతికి 'జీరో టాలరెన్స్'
- 22 - ఏ జాబితాలో 16 లక్షల ఎకరాలకు ఊరట
- భూ రికార్డుల భద్రతకు 'మీభూమి - బ్లాక్‌చైన్'
- మార్చి నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలి
- రూ.5 వేల కోట్ల విలువైన 31 వేల ఎకరాలకు వివాదాల నుంచి విముక్తి
- బ్లాక్‌చైన్‌తో రీసర్వే భూములకు భద్రత
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు


ఏళ్ల తరబడిగా నలుగుతున్న భూ వివాదాలకు చరమగీతం పాడాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వచ్చే మార్చి నాటికి దీర్ఘకాలిక భూ సమస్యలన్నింటినీ పరిష్కరించి, భూ వివాదాలు లేని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. ప్రతి 15 రోజులకు ఒక ప్రధాన భూ సమస్యను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అమరావతి**
రాష్ట్రంలో ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు వచ్చే మార్చి నాటికి శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒక ప్రధాన భూ సమస్యను గుర్తించి, దానికి ప్రాధాన్యంగా ఎంచుకుని పరిష్కరించాలని సూచించారు. పేదలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. భూ పరిపాలనలో ఒక్క రూపాయి కూడా అవినీతికి తావులేకుండా 'జీరో టాలరెన్స్' విధానం అమలు చేయాలని హెచ్చరించారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ వివాదాలకు పరిష్కారం చూపే దిశగా

-మిగతా 3 లో





## బ్రిక్స్‌దే పైచేయి..

- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా దాదాపు 40 శాతమన్న పుతిన్
- జీ7 దేశాల ఆర్థిక వాటా 29 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమన్న రష్యా అధ్యక్షుడు
- బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించిన పుతిన్
- పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరుస్తున్నాయని ఆరోపణ
- రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించారన్న పుతిన్
- ఆంక్షలున్నా రష్యా ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని వెల్లడి
- మోదీ--పుతిన్ భేటీలో ఉక్రెయిన్ సంక్షోభం, ద్వైపాక్షిక అంశాలపై చర్చ

## విభేధాలు పరిష్కరించుకుందాం






### స్థానిక సంస్థల ఎన్నికలపై
## షర్మిల కీలక నిర్ణయం

- రఘువీరారెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ కన్వీనర్‌గా జేడీ శీలంకు బాధ్యతలు
- రుద్రరాజు, పల్లంరాజు, కృపారాణి, మస్తాన్‌వలి, తులసిరెడ్డికి చోటు
- సోషల్ మీడియా, ఎన్నికల సమన్వయ బాధ్యతలు కిరణ్‌కుమార్‌రెడ్డికి
- గరిష్ఠ స్థానాలు కైవసం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని షర్మిల ఆదేశం
- అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై కమిటీదే కీలక బాధ్యత
- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- డీసీసీ, నగర కాంగ్రెస్ అధ్యక్షులతో నిరంతర సమన్వయం

**అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్

-మిగతా 3 లో

## అప్పులు.. మోసాలతో..
# చిట్వేలి కలవరం!

**అజ్ఞాతంలోకి హోటల్ వ్యాపారి..**

- బాధితుల్లో ఆందోళన
- నగదు, బంగారం తీసుకెళ్లాడంటూ పోలీసులకు ఫిర్యాదులు
- ఒక్కొక్కరుగా పోలీస్ స్టేషన్‌కు చేరుతున్న బాధితులు
- మరికొందరూ ఐపీ బాటలోనేనా?

**చిట్వేలి (డ్రీమ్ టైమ్స్) సెప్టెంబర్ 11 :**

పాడి పంటలు, వ్యాపారాలతో ఒకప్పుడు సుభిక్షంగా కనిపించిన చిట్వేలి మండలంలో ఇప్పుడు అప్పులు, ఆర్థిక లావాదేవీలు, మోసాల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. వ్యాపారాల పేరుతో పెద్ద మొత్తాల్లో అప్పులు తీసుకుని, వాటిని తిరిగి చెల్లించలేక కొందరు కనిపించకుండా పోతున్నారనే ప్రచారం స్థానికంగా ఆందోళనకు దారితీస్తోంది. తాజాగా చిట్వేలి పట్టణానికి చెందిన ఓ హోటల్ వ్యాపారి అజ్ఞాతంలోకి వెళ్లిన ఘటనతో పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది.

-మిగతా 4 లో



# స్టూడెంట్ వీసాలపై ఆస్ట్రేలియా కఠిన నిర్ణయం

-భారతీయ విద్యార్థుల వీసాల తిరస్కరణకు భారీగా పెరిగిన రేటు
-2026 జూన్‌లో 24.2 శాతానికి చేరిన వీసాల తిరస్కరణ
-పదేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయికి పెరిగిన తిరస్కరణ రేటు
-భారత్ నుంచి దరఖాస్తు చేసుకున్న 40 శాతం విద్యార్థులకు నిరాశ
-నేపాల్ విద్యార్థుల వీసాల తిరస్కరణ 51 శాతం
-చైనా విద్యార్థుల వీసా తిరస్కరణ రేటు 5.8 శాతమే
-వలసల అవసరాలకు అనుగుణంగా తనిఖీలు పెంచిన ఆస్ట్రేలియా
-వీసా తిరస్కరణకు గురైనవారికి రివ్యూ, మళ్లీ దరఖాస్తు అవకాశం




**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలను ఆస్ట్రేలియా తగ్గించింది. దీంతో భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది. గడిచిన పదేళ్లలో స్టూడెంట్ వీసాల తిరస్కరించిన రేటు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ దేశ హోంశాఖ డేటా ప్రకారం 2026 జూన్‌లో 24.2 శాతం మేర స్టూడెంట్ వీసాలను ఆస్ట్రేలియా తిరస్కరించినట్లు తెలిసింది. 2016 జూన్‌లో 7.9 శాతంగా ఉన్న తిరస్కరణ రేటు.. ఇక 2026 జూన్ వరకు అత్యధిక స్థాయికి చేరినట్లు ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్, ఇండియా స్టూడెంట్ల వీసాలను ఆస్ట్రేలియా అత్యధిక స్థాయిలో తిరస్కరించింది. నేపాల్‌కు చెందిన 51 శాతం మంది విద్యార్థులను వీసాలను, భారత్‌కు చెందిన 40 శాతం మంది విద్యార్థులను వీసాలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇక చైనా విద్యార్థుల వీసాల తిరస్కరణ రేటు 5.8 శాతం ఉన్నట్లు గుర్తించారు. వలసల అవసరాలకు తగినట్లు చెకింగ్ చేస్తున్నట్లు ఆస్ట్రేలియా చెబుతున్నా.. విద్యార్థుల వీసాలపై స్క్రూట్నీ పెరిగినట్లు డేటా ద్వారా తెలుస్తోంది. ఆస్ట్రేలియా వీసా తిరస్కరణకు గురైన విద్యార్థులు ముందుగా రెఫ్యూజల్ లెటర్‌ను పరిశీలించాలి, దాంట్లో పేర్కొన్న కారణాలను విశ్లేషించుకోవాలి, ఒకవేళ న్యాయపరంగా కరెక్టుగా ఉంటే, అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ ట్రిబ్యునల్ ద్వారా విద్యార్థులు మరోసారి తమ వీసా అప్లికేషన్ చేసుకోవచ్చు.


# మద్యం మత్తులో సర్జరీ చేసిన డాక్టర్.. బాబుకు జన్మనిచ్చి గర్భిణి మృతి

-డాక్టర్ కేపీ మద్యం మత్తులోనే గర్భిణి జూలీకి సర్జరీ
-ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తుండగా ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించిన అంబులెన్స్ డ్రైవర్
-పురిటినొప్పులతో ఆస్పత్రికి చేరిన జూలీకి రాత్రివేళ సర్జరీ
-మద్యం మత్తులో తూగుతూనే ఆపరేషన్ చేసిన డాక్టర్ కేపీ
-మగబిడ్డకు జన్మనిచ్చిన అనంతరం విషమించిన జూలీ పరిస్థితి
-బరేలీ పెద్దాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి
-వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ
-డాక్టర్‌పై పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు



**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** ఉత్తర ప్రదేశ్‌లో దారుణం జరిగింది. ఒక గర్భిణికి మద్యం మత్తులో ఉన్న డాక్టర్ సర్జరీ చేయడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన యూపీ, షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ నెల 8న జరిగింది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలివి. పువాయాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకర్వా గ్రామానికి చెందిన జూలీ అనే యువతి గర్భవతి. ఆమెకు సెప్టెంబర్ 8న సాయంత్రం పురిటినొప్పులు రావడంతో ఒక అంబులెన్సులో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మార్గమధ్యలో అంబులెన్స్ డ్రైవర్ పువాయాన్ సమీపంలోని ఒక ప్రైవేటు సమీపంలో ఆపాడు. అక్కడే చికిత్స బాగుంటుందని సూచించాడు. దీంతో అప్పటికే నొప్పులతో ఇబ్బంది పడుతున్న జూలీని అదే ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ రాత్రి పూట డ్యూటీలో ఉన్న డా.ఫిరోజ్.. మరో డాక్టర్ కేపీకి సమాచారం అందించాడు. దీంతో డాక్టర్ కేపీ ఆస్పత్రికి చేరుకున్నాడు. అప్పటికే అతడు మద్యం మత్తులో, తూగుతున్నాడు. అయినప్పటికీ సర్జరీ చేశాడు. జూలీ.. బాబుకు జన్మనిచ్చింది. కానీ, ఆ తర్వాత జూలీ పరిస్థితి విషమించింది. దీంతో ఆమెను బరేలిలోని పెద్దాసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచించారు. వారి సూచన మేరకు జూలీని అంబులెన్సులో తీసుకెళుతుండగా, మార్గమధ్యలో మరణించింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ మద్యం మత్తులో సర్జరీ చేయడం వల్లే జూలీ మరణించిందని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏఐ టెక్నాలజీతో మిస్సైళ్లు అభివృద్ధి చేస్తున్న యెమెన్ హౌతీలు: ఆంథ్రోపిక్ రిపోర్టు



**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** ఏఐతో మానవాళి అంతం అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆంత్రోపిక్ పరిశోధకుడు జాకబ్ కాక్సన్ ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ భయాందోళనలకు తగినట్లే ఆంత్రోపిక్ సంస్థ ఓ చేదు నిజాన్ని వెల్లడించింది. యెమెన్‌లోని హౌతీలు తమ క్లాడ్ ఏఐ టెక్నాలజీతో ఆయుధాలను డెవలప్ చేస్తున్నట్లు ఆంత్రోపిక్ పేర్కొన్నది. క్షిపణులు, రాకెట్లకు చెందిన సాఫ్ట్‌వేర్‌ను క్లాడ్ ఏఐ ద్వారా డెవలప్ చేస్తున్నట్లు గుర్తించారు. క్లాడ్ మోడల్‌తో ఆయుధాలు తయారీ చేస్తున్న వివిధ బృందాలను గుర్తించినట్లు ఆ కంపెనీ వెల్లడించింది. చైనా, రష్యా, యెమెన్ దేశాల్లో క్లాడ్ మోడల్ ఆపరేషన్స్ జరుగుతున్నట్లు ఆంత్రోపిక్ సంస్థ పేర్కొన్నది. యెమెన్‌లోని ఓ గ్రూపు.. మిస్సైల్ ప్రోగ్రామ్‌పై పనిచేస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను ఆ గ్రూపు తయారు చేస్తున్నట్లు ఆంత్రోపిక్ తెలిపింది. అయితే మానవ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల స్థానంలో ఆ గ్రూపు క్లాడ్ కోడ్‌ను వాడినట్లు ఆంత్రోపిక్ ఆందోళన వ్యక్తం చేసింది. ఎగిరే వాహనాల కోసం కావాల్సిన గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ సాఫ్ట్‌వేర్ డెవలప్ కోసం క్లాడ్ కోడింగ్‌ను వాడుతున్నట్లు తెలిసింది. అయితే క్లాడ్ టెక్నాలజీ ఆధారంగా నిర్మించిన ఓ రాకెట్ ప్రయోగం వేళ విఫలమైనట్లు తెలిసిందన్నారు. క్షిపణికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను కేవలం క్లాడ్ కోడింగ్‌తో యెమెన్ సంస్థ డెవలప్ చేసినట్లు ఆంత్రోపిక్ చెప్పింది. ఏఐ మోడల్స్ ద్వారా జీవాయుధాలను తయారు చేసే అవకాశాలు ఉన్నట్లు కూడా ఆంత్రోపిక్ సంస్థ తన హెచ్చరికలో పేర్కొన్నది.

# కాళీమాత గుడిలో చేపలు తిన్న బెంగాల్ సీఎం



**కోల్‌కతా సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** దుర్గాపూజ వేళ మాంసాహారం తినరాదు అని బెంగాలీలకు ఇటీవల ఓ హిందూ సాధువు సూచన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి. గుడిలో మాంసాహారాన్ని భుజించడం సంప్రదాయమా కాదా అన్న చర్చ జరిగింది. కానీ బెంగాల్‌లో మాత్రం గుడిలో చేపల్ని తింటారు. ఇక గురువారం కౌశిక్ అమావాస్య సందర్భంగా ఆ రాష్ట్ర సీఎం సువేంధు అధికారి చేపలు తిన్నారు. కోల్‌కతాలోని కాళీఘాట్‌ను విజిట్ చేసిన ఆయన అక్కడ అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన ఫ్రై చేపను భుజించారు. ఫ్రైడ్ ఫిష్‌తో పాటు బసంతి పులావ్ ఆయన ప్లేట్‌లో ఉన్నట్లు ఫోటోలు, వీడియోలు రిలీజ్ అయ్యాయి. కాళీమాతకు మేక మాంసం. చేపల్ని నైవేద్యంగా పెట్టడం బెంగాల్‌లో సంప్రదాయం. ఇక ఆ నైవేద్యాన్ని భక్తితో భక్తులు సేవిస్తారు. అయితే శాఖాహార భోజన పద్ధతులను బెంగాలీలపై రుద్దుతున్నట్లు బీజేపీపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం సువేందు అధికారి తాజా స్టంట్‌తో చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటనతో శాఖాహార, మాంసాహార చర్చ ముగుస్తుందని ఆశిస్తున్నట్లు బీజేపీ పేర్కొన్నది. బెంగాలీ విశ్వాసాలను, సంప్రదాయాలను, జీవన విధానాలను గౌరవిస్తామని, సీఎం సువేందు అధికారి నాయకత్వంలో బెంగాలీలకు అన్ని ప్రయోజనాలు కలిగేలా చేస్తామని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి తెలిపారు. ఇటీవల భగేశ్వర్ థామ్‌కు చెందిన ధీరేంద్ర శాస్త్రి.. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ దుర్గాపూజ వేళ మాంసాహారాన్ని విడిచిపెట్టాలని పేర్కొన్నారు. దుర్గాపూజ వేళ నాన్ వెజ్ తింటున్న బెంగాలీలను పాకండులు అంటూ విమర్శించారు. బెంగాల్‌లోని మాంసం, లిక్కర్ షాపులు దుర్గాపూజ వేళ మూసివేయాలని కూడా భగేశ్వర్ బాబా తన ప్రసంగంలో తెలిపారు. ఆ వ్యాఖ్యలతో బెంగాలీ ప్రజల్లో వెజ్-నాన్‌వెజ్ అంశంపై చర్చ మొదలైంది. కానీ ఆ బాబాను ఓ కార్యక్రమానికి సీఎం ఆహ్వానించారు. బెంగాలీ ఆహార నియమావళి విషయంలో ఎవరూ తమకు హుకుం ఇవ్వలేరని సీఎం అన్నారు. బెంగాలీలు చేపలు, మాంసాన్ని తింటారని, ఈ అంశంలో వివేకానంద కూడా బెంగాలీలకు అనుకూలంగా మాట్లాడారని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య తెలిపారు. భగేశ్వర్ బాబా దిష్టబొమ్మలను దగ్ధం చేసిన వారిని అరెస్టు చేయాలని సీఎం ఆదేశించారు. తాను సనాతన హిందువును అని, మహాష్టమి నాడు దుర్గామాతను పూజిస్తానని, ఆ రోజు సాత్విక ఆహారాన్ని తీసుకుంటానని, కార్తీక మాసంలో కూడా శాఖాహారం తింటానని, అయితే కాళీమాతకు నైవేద్యం పెట్టిన నాన్‌వెజ్ ఆహారాన్ని కూడా తింటానని, ఇవాళ కాళీ గుడిలో అమ్మవారికి చేప తల, ఫ్రైడ్ ఫిష్, బసంతి పులావ్ పెట్టారని, వాటిని తిన్నట్లు సీఎం తెలిపారు.

# పాకిస్తాన్‌లో మైనర్ హిందూ బాలికలపై దారుణం

-అంజాద్ సోలాంగి, మన్సూర్ సోలాంగి చేతిలో 13, 14 ఏళ్ల అక్కాచెల్లెళ్ల కిడ్నాప్
-బాలికలను బలవంతంగా ఇస్లాంలోకి మార్చిన నిందితులు
-మతమార్పిడి అనంతరం బాలికలకు బలవంతపు వివాహం
-తమను తల్లిదండ్రుల వద్దకు పంపాలంటూ కోర్టులో బాలికల వేడుకోలు
-బాలికల అభ్యర్థనను పట్టించుకోని జిల్లా కోర్టు
-తల్లిదండ్రుల వద్దకు పంపకుండా సురక్షిత ప్రాంతానికి తరలింపు
-సింధ్‌లో పది రోజుల్లో ఆరుగురు మైనర్ బాలికల కిడ్నాప్
వరుస ఘటనలపై సింధీ హక్కుల సంస్థ ఆందోళన



**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** పాకిస్తాన్‌లో మైనారిటీలపై వేధింపులు, దాడులు సాధారణమయ్యాయి. ముఖ్యంగా హిందూ యువతుల్ని కిడ్నాప్ చేసి, బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్నారు. తాజాగా, అలాంటి ఒక ఘటనే ఇటీవల పాకిస్తాన్‌లో జరిగింది. 13, 14 ఏళ్ల వయసున్న హిందూ అక్కాచెల్లెళ్లను కిడ్నాప్ చేసి, బలవంతపు మత మార్పిడి చేశారు. అనంతరం పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ ఘటన ఈ నెల 9న పాకిస్తాన్, సింధ్ ప్రాంతంలోని తాండో అల్లహ్యార్ జిల్లాలో జరిగింది. ఈ ప్రాంతంలో హిందువులు ఎక్కువగా ఉంటారు. కచ్చి కోల్హి అనే హిందూ మతానికి చెందిన 13, 14 ఏళ్ల బాలికలను అంజాద్ సోలాంగి, మన్సూర్ సోలాంగి అనే ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. బలవంతంగా ఇస్లాంలోకి మార్చారు. అనంతరం పెళ్లి చేసుకున్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబం స్థానిక జిల్లా కోర్టును ఆశ్రయించింది. బాధిత బాలికలు ఇద్దరూ కోర్టుకు హాజరయ్యారు. తమను కిడ్నాప్ చేసి, మత మార్పిడి చేసి, బలవంతంగా పెళ్లి చేసుకున్నారని ఆ బాలికలు కోర్టుకు తెలిపారు. తమను తల్లిదండ్రులతోపాటు ఇంటికి పంపించాలని బాలికలు కోర్టును వేడుకున్నారు. అయినప్పటికీ కోర్టు కరుణించలేదు. బాలికలను తమ తల్లిదండ్రులు ఉండే ఇంటికి పంపించేందుకు కోర్టు నిరాకరించింది. బాలికలను సురక్షిత ప్రదేశానికి మాత్రమే తరలించాలని కోర్టు ఆదేశించింది. ఈ విషయంలో బాలికలు న్యాయమూర్తిని ఎంతగా వేడుకున్నా, కన్నీళ్లు పెట్టుకున్నా సరైన స్పందన రాలేదు. ఈ ఘటన అక్కడి హిందువుల విషయంలో పాక్ ముస్లిం ప్రజలు, వ్యవస్థలు ఎలా ప్రవర్తిస్తున్నాయో తెలియజేస్తుంది. పాకిస్తాన్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై అమెరికాకు చెందిన సింధి హక్కుల సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది. సింధ్ జిల్లాలో గడిచిన పది రోజుల్లో ఆరుగురు మైనర్ బాలికలను కిడ్నాప్ చేసి, మత మార్పిడులకు పాల్పడ్డారని ఈ సంస్థ తెలిపింది. ఇటువంటి ఘటనలు పాకిస్తాన్‌లో సర్వసాధారణమైపోయాయని వెల్లడించింది.

# 26 ఏళ్ల యువకుడిలో గర్భసంచి..

-ఇన్‌ఫెర్టిలిటీ పరీక్షలో
బయటపడ్డ అరుదైన లక్షణం



**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** ఢిల్లీలో ఒక అరుదైన వైద్య ఘటన జరిగింది. స్త్రీలలో మాత్రమే ఉండే గర్భసంచి.. ఒక 26 ఏళ్ల యువకుడిలో గుర్తించారు. ఇదో అరుదైన శారీరక లక్షణమని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. ఢిల్లీకి చెందిన 26 ఏళ్ల ఒక యువకుడు సంతానలేమి సమస్యతో ఇటీవల ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లాడు. అక్కడ ప్రత్యేక వైద్య నిపుణులు అతడికి పలు పరీక్షలు నిర్వహించారు. అతడికి మగవారికి లాగే అవయవాలు, ఇతర లక్షణాలు సాధారణంగానే ఉన్నాయి. కానీ, కొన్నింటిలో తేడాలున్నట్లు వైద్యులు గుర్తించారు. అతడికి రెండు వృషణాలు లేవు. అలాగే, వీర్య పరీక్ష నిర్వహించగా శుక్రకణాలు అస్సలు లేవని తేలింది. దీంతో అతడికి వైద్యులు మరిన్ని పరీక్షలు నిర్వహించారు. క్రోమోజోమ్ పరీక్ష నిర్వహించగా మగవారికి ఉండే ఎక్స్‌వై మేల్ క్రోమోజోమ్‌లే ఉన్నాయి. ఈ విషయంలో ఎలాంటి లోపం లేదు. అనంతరం అతడికి ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ నిర్వహించగా షాకింగ్ విషయం బయటపడింది. అదే.. అతడికి గర్భసంచి ఉండటం. అది కూడా మహిళల్లాగే పూర్తిస్థాయి గర్భసంచిని అతడి కడుపులో వైద్యులు గుర్తించారు. అలాగే, వృషణాలు కూడ గర్భసంచి లోపల ఉన్నాయి. అవి కూడా మహిళల్లో ఉండే అండాలలాగా ఉన్నట్లు కనుగొన్నారు. ఇలా మగవారిలో గర్భసంచి, అండాలు ఉండటాన్ని వైద్య పరిభాషలో పెర్సిస్టెంట్ ముల్లేరియన్ డక్ట్ సిండ్రోమ్ (పీఎండీఎస్) అంటారని వైద్య నిపుణులు అంటున్నారు. ఇది చాలా అరుదైన లక్షణమని అన్నారు. వారు మగవారిలాగే, ఇతర అవయవాలు, లక్షణాలు కలిగి ఉన్నప్పటికీ గర్భసంచి, అండాలు కలిగి ఉంటారని వైద్య నిపుణులు వివరించారు. ఇక, వీర్యంలో శుక్రకణాలు లేకపోవడాన్ని అజూస్పెర్మియా అంటారని కూడా వైద్యులు తెలిపారు. వీరికి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువే ఉంటాయన్నారు. ఈ అరుదైన లక్షణాలు బయటపడ్డ వ్యక్తిలోని గర్భసంచిని, వృషణాల్ని తొలగించామని వైద్యులు తెలిపారు. దీనికి కారణం ఉందన్నారు. ఇవి ఇలాగే ఉండిపోతే.. అవి క్యాన్సర్‌కు దారి తీసే అవకాశం ఉందని, అందుకే వాటిని అతడి శరీరం నుంచి తొలగించామని చెప్పారు. ప్రస్తుతం అతడు క్షేమంగానే ఉన్నట్లు తెలిపారు. అతడి గర్భసంచి, వృషణాల్ని పరీక్షల కోసం పంపించామన్నారు

# స్టూడెంట్ వీసాలను తగ్గించిన ఆస్ట్రేలియా..




**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలను ఆస్ట్రేలియా తగ్గించింది. దీంతో భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది. గడిచిన పదేళ్లలో స్టూడెంట్ వీసాల తిరస్కరించిన రేటు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ దేశ హోంశాఖ డేటా ప్రకారం 2026 జూన్‌లో 24.2 శాతం మేర స్టూడెంట్ వీసాలను ఆస్ట్రేలియా తిరస్కరించినట్లు తెలిసింది. 2016 జూన్‌లో 7.9 శాతంగా ఉన్న తిరస్కరణ రేటు.. ఇక 2026 జూన్ వరకు అత్యధిక స్థాయికి చేరినట్లు ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్, ఇండియా స్టూడెంట్ల వీసాలను ఆస్ట్రేలియా అత్యధిక స్థాయిలో తిరస్కరించింది. నేపాల్‌కు చెందిన 51 శాతం మంది విద్యార్థులను వీసాలను, భారత్‌కు చెందిన 40 శాతం మంది విద్యార్థులను వీసాలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇక చైనా విద్యార్థుల వీసాల తిరస్కరణ రేటు 5.8 శాతం ఉన్నట్లు గుర్తించారు. వలసల అవసరాలకు తగినట్లు చెకింగ్ చేస్తున్నట్లు ఆస్ట్రేలియా చెబుతున్నా.. విద్యార్థుల వీసాలపై స్క్రూట్నీ పెరిగినట్లు డేటా ద్వారా తెలుస్తోంది. ఆస్ట్రేలియా వీసా తిరస్కరణకు గురైన విద్యార్థులు ముందుగా రెఫ్యూజల్ లెటర్‌ను పరిశీలించాలి, దాంట్లో పేర్కొన్న కారణాలను విశ్లేషించుకోవాలి, ఒకవేళ న్యాయపరంగా కరెక్టుగా ఉంటే, అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ ట్రిబ్యునల్ ద్వారా విద్యార్థులు మరోసారి తమ వీసా అప్లికేషన్ చేసుకోవచ్చు.

# భూకంపాన్ని సృష్టించిన ఇజ్రాయెల్..


**-హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం**
**-బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు**
**-భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు**
**-దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం**
**-అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి**
**-భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత**
**-దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**
**-ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్**



నేటి టెక్నాలజీ యుగంలో బాంబు దాడులు ఎంత తీవ్రంగా ఉంటాయో చెప్పేందుకు ఈ దాడి ఒక ఉదాహరణ. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి.. ఏకంగా భారీ భూంకపాన్ని సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని లెబనాన్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. భూకంప తీవ్రత 4.1గా నమోదైనట్లు అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది.లెబనాన్‌లో హెజ్బొల్లా ఉగ్ర సంస్థకు చెందిన స్థావరాలు ఉన్న సంగతి తెలిసిందే. వీటిపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా అలి అల్ తాహెర్ రిడ్జ్ ప్రాంతంలోని హెజ్బొల్లాకు చెందిన ఒక టన్నెల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడికి పాల్పడింది. ఈ భారీ దాడితో ఆ టన్నెల్ కూలిపోయింది. ఇదే సమయంలో బాంబు తీవ్రత కారణంగా చుట్టుపక్కల ప్రకంపనలు వచ్చాయి. దీని కారణంగా స్థానికంగా భూకంపం నమోదైంది. ఈ భూకంపం తీవ్రత 4.1గా ఉన్నట్లు అమెరికా సంస్థ తెలిపింది.దక్షిణ లెబనాన్‌లోని నబాతే సహా అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు కనిపించినట్లు వెల్లడించింది. లెబనాన్‌పై జరిపిన ఈ దాడిని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ కూడా అంగీకరించారు. దశాబ్దాల క్రితం ఇరాన్ నిధులతో నిర్మించిన తీవ్రవాద స్థావరాల్ని ధ్వంసం చేసినట్లు వారు ప్రకటించారు. ఈ ప్రాంతంపై పట్టు సాధించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో కూడా విడుదలైంది.

# బ్రిక్స్‌దే పైచేయి..

న్యూఢిల్లీ,



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా దాదాపు 40 శాతానికి చేరగా.. జీ7 దేశాల వాటా 29 శాతానికే పరిమితమైందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమని పేర్కొన్నారు.న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ వ్యాపార సదస్సులో పుతిన్ మాట్లాడుతూ.. బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించారు. భారత్ సహా సభ్య దేశాల ఆర్థిక ప్రభావం పెరుగుతోందని, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరిచేందుకు ఆంక్షలను ఉపయోగిస్తున్నాయని ఆరోపించారు. రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించినప్పటికీ తమ దేశ ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని తెలిపారు.

మోదీ--పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ దాదాపు 45 నిమిషాలపాటు సమావేశమయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, భారత్--రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఉక్రెయిన్ సమస్యకు చర్చలు, దౌత్యమే ఏకైక మార్గమని మోదీ పునరుద్ఘాటించారు. రక్షణ, ఇంధనం, వాణిజ్యం, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడంపైనా ఇరువురు నేతలు చర్చించారు.

# విబేధాలు పరిష్కరించుకుందాం

**-జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు**
**-బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు**
**-నేడు ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం**




**బీజింగ్**

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు, ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చల కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు రానున్న నేపథ్యంలో బీజింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, చైనాలు తమ మధ్య ఉన్న విభేదాలను సరిగ్గా పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో ముందుకు తీసుకెళ్లాలని కోరింది. మోదీ--జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపై మీడియా ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ.. ఇరు దేశాల నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో సంబంధాలను కొనసాగిస్తామని తెలిపారు. పొరుగు దేశాలతో స్నేహపూర్వక, పరస్పర సహకార సంబంధాలను కొనసాగించేందుకు భారత్‌తో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందన్నారు. కజాన్, టియాంజిన్‌లో జరిగిన సమావేశాల తర్వాత వరుసగా మూడో ఏడాది ఇరువురు నేతలు భేటీ కానున్నారని పేర్కొన్నారు.

బ్రిక్స్ కీలక వేదిక

వర్ధమాన ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఐక్యత, సహకారానికి బ్రిక్స్ కీలక వేదికగా మారిందని మావో నింగ్ అన్నారు. బహుళపక్షవాదం, న్యాయం, సమ్మిళితత్వం, ఉమ్మడి అభివృద్ధికి బ్రిక్స్ కట్టుబడి ఉందని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో బ్రిక్స్ కీలక శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

ఏడేళ్ల తర్వాత భారత్‌కు

జిన్‌పింగ్ చివరిసారిగా 2019లో భారత్‌కు వచ్చారు. చెన్నై సమీపంలోని మామల్లపురంలో ప్రధాని మోదీతో అనధికారిక సమావేశంలో పాల్గొన్నారు. 2020లో గల్వాన్ ఘర్షణల తర్వాత భారత్--చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

మొదటి తరువాయి

అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు




**న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీంతో పలు ప్రభుత్వ బ్యాంకుల్లో బ్రాంచ్ కార్యకలాపాలు, నగదు లావాదేవీలు, చెక్కు క్లియరెన్సులు నిలిచిపోయాయి. అయితే హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ బ్యాంకుల్లో సేవలు కొనసాగుతున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు యథావిధిగా పనిచేస్తున్నాయి.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దూకుడు

**-భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం**
**-4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ**
**-ప్రపంచ జనాభాలో దాదాపు సగం**
**-ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా**
**-వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు**
**--బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోదీ**



లిన్యూఢిల్లీ:లి ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యం పెరుగుతున్న వేళ.. బ్రిక్స్ వేదికపై భారత్ తన స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తోంది. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల పాత్ర, భారత్ సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. బ్రిక్స్ కేవలం ఒక అంతర్జాతీయ కూటమి కాదని.. ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోందని మోడీ స్పష్టం చేశారు. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కుటుంబం ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా దేశాలతో ప్రారంభమైన ఈ ఆలోచన.. తర్వాత దక్షిణాఫ్రికా చేరికతో బ్రిక్స్ గా మారింది. 2024 నుంచి ఈ కూటమి మరింత విస్తరించింది. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ వంటి దేశాలు సభ్యులుగా చేరగా, 2025లో ఇండోనేషియా కూడా పూర్తి సభ్యత్వం పొందింది. ప్రస్తుతం 11 పూర్తి సభ్య దేశాలతో పాటు 10 భాగస్వామ్య దేశాలతో విస్తరించిన కుటుంబంగా బ్రిక్స్ ఎదిగింది. అందుకే మోడీ దీనిని '21 దేశాల కుటుంబం'గా అభివర్ణించారు. బ్రిక్స్ విస్తరణ వెనుక ఉన్న అసలు బలం దాని జనాభా, ఆర్థిక సామర్థ్యం. 11 సభ్య దేశాలు మాత్రమే కలిపినా ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. కొనుగోలు శక్తి సమానత్వం (ౠౠ) ఆధారంగా ప్రపంచ జీడీపీలో సుమారు 40 శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. ప్రపంచ వాణిజ్యంలోనూ ఈ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోంది. 2003లో బ్రిక్స్ దేశాల సరుకుల ఎగుమతులు సుమారు 900 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024 నాటికి అవి దాదాపు 6 ట్రిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచ ఎగుమతుల్లో బ్రిక్స్ వాటా కూడా దాదాపు రెట్టింపై 24 శాతానికి చేరిందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. భారత్‌కు బ్రిక్స్ కేవలం దౌత్య వేదిక కాదు. ఇది వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఇంధన భద్రత, సరఫరా గొలుసులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించే వేదికగా మారుతోంది. బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్యం కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా చైనా, రష్యా, యూఏఈ, ఇరాన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో భారత్‌కు వాణిజ్య, ఇంధన, పెట్టుబడి సంబంధాలు ఉన్నాయి. మోడీ ప్రసంగంలోని ప్రధాన సందేశం కూడా ఇదే. బ్రిక్స్ ద్వారా భారత్ ప్రపంచంతో మరింత బలమైన ఆర్థిక అనుసంధానాన్ని ఏర్పరుచుకుంటోంది. భారతదేశం తన మార్కెట్, తయారీ సామర్థ్యం, డిజిటల్ మౌలిక వసతులు, స్టార్టప్ వ్యవస్థ, సాంకేతిక నైపుణ్యాలను బ్రిక్స్ దేశాలతో అనుసంధానించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, సుంకాలు, సరఫరా గొలుసుల అంతరాయాలు కొనసాగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య సహకారం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకు గవర్నర్లు కూడా అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో సంస్కరణలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (×ఎఫ్), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం ఉండాలని వారు కోరారు.


# టీచర్ల జోలికొస్తే చర్యలు తప్పవు

మొదటి తరువాయి

చూశానని, ఏటా 3 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. ఐదేళ్లలో సుమారు 30 వేల మంది టీచర్లను నియమిస్తామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని లోకేష్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని, 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు సుమారు 300 కేసులు వేశారని, అయితే ఆ కేసుల్లో ప్రభుత్వాన్ని కోర్టులు తప్పుపట్టలేదని తెలిపారు. డీఎస్సీపై వచ్చిన ప్రతి ఆరోపణకు అధికారులు ఆధారాలతో సమాధానం ఇచ్చారని లోకేష్ పేర్కొన్నారు. త్వరలోనే కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో శాప్ చైర్మన్ రవినాయుడు కూడా జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చెప్పిన అసత్యాలనే మళ్లీ మళ్లీ చెబుతున్నారని మండిపడ్డారు. డీఎస్సీ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఒక్క అభ్యర్థి కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు. తన సొంత మీడియా ద్వారా బాధితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని, 16 వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తుతో రాజకీయ చెలగాటం ఆడుతున్నారని రవినాయుడు ధ్వజమెత్తారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ లక్ష్యమని విమర్శించారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 అంశాలను డీఎస్సీకి ముడిపెట్టి నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలపై కూడా జగన్ సమాధానం చెప్పాలని రవినాయుడు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారుల సంక్షేమం కోసం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని, మెరిట్ సాధించిన క్రీడాకారులకు పరీక్ష లేకుండానే ఉద్యోగాలు కల్పించేలా జీవో నంబర్ 4 తీసుకొచ్చామని వివరించారు. దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, జీవో జారీ చేసినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

# శతాబ్దం కాలం నాటి భూ సమస్యలకు చెక్

మొదటి తరువాయి



కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక భూములు వివాదాల్లో చిక్కుకున్నాయని పేర్కొన్న ఆయన.. శతాబ్దం కాలం నాటి సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 232 దీర్ఘకాలిక భూ వివాదాలను పరిష్కరించామని, వాటి విలువ సుమారు రూ.5 వేల కోట్లు ఉంటుందని తెలిపారు. మొత్తం 31 వేల ఎకరాల భూములను వివాదాల నుంచి విముక్తి కల్పించినట్లు వెల్లడించారు.

120 ఏళ్ల సమస్యకు పరిష్కారం

జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అంబటిపేటలో గ్రౌండ్ రెంట్ భూముల సమస్య 120 ఏళ్లుగా కొనసాగుతోందని.. అలాంటి సమస్యను కూడా పరిష్కరించగలిగామని చెప్పారు. ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగేలా భూ వివాదాలను పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో ఎక్కడా అవినీతికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. మంత్రులు, అధికారులు పరిష్కరించిన సమస్యల వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రీసర్వే పూర్తయిన భూములకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రత కల్పించాలని, నవంబరు 1 నుంచి రియల్‌టైమ్ ఇంటిగ్రేషన్ చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

రీసర్వే వేగవంతం

కలెక్టర్ల సదస్సు రెండో రోజు రెవెన్యూ, భూపరిపాలన అంశాలపై నిర్వహించిన సమీక్షలో సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం పై వివరాలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 16,816 గ్రామాలను రీసర్వేకు ఎంపిక చేయగా, ఇప్పటివరకు 9,005 గ్రామాల్లో సర్వే పూర్తయిందని తెలిపారు. మిగిలిన 7,811 గ్రామాల్లో పనులను వేగవంతం చేసి వచ్చే నవంబర్ నాటికి మరో దశలో పురోగతి సాధించేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. తొలిదశలో ఏడు జిల్లాల్లోని 89 గ్రామాల్లో 1.47 లక్షల ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ (ఎల్‌పీఎం)లకు బ్లాక్‌చైన్ ఐడీలను కేటాయించినట్లు వెల్లడించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, సర్వే, రికార్డుల సవరణ (ఆర్వోఆర్) పూర్తయిన భూములన్నింటినీ వచ్చే 45 రోజుల్లో బ్లాక్‌చైన్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఏ భూమికి సర్వే పూర్తయినా వెంటనే బ్లాక్‌చైన్‌లో భద్రపరిచే విధానం అమలు చేయాలని సూచించారు.

మ్యూటేషన్లలో పారదర్శకత

ప్రజల నుంచి వచ్చే మ్యూటేషన్ దరఖాస్తుల తిరస్కరణ రేటును 20 శాతం నుంచి 2 శాతానికి తగ్గించినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు జారీ చేసే సమయంలో, దరఖాస్తు పరిష్కరించిన తర్వాత కూడా ఈ--కేవైసీ ద్వారా దరఖాస్తుదారుడి ఆమోదం తీసుకుంటున్నామని వివరించారు.

232 భారీ వివాదాలకు పరిష్కారం

గత రెండేళ్లలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 232 భారీ భూ వివాదాలను పరిష్కరించినట్లు జయలక్ష్మి తెలిపారు. వీటి ద్వారా 1.18 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగిందని, రూ.5,014 కోట్ల విలువైన 31,827 ఎకరాల భూములు వివాదాల నుంచి బయటపడ్డాయని వెల్లడించారు. వినూత్న జిల్లాలైన కలికిరిది, ఏనికేపల్లి, మైదుకూరు, నంద్యాలలోని గుటుపల్లి, తిరుపతిలోని సెట్టిపల్లి, నెల్లూరులోని భగత్‌సింగ్ కాలనీ, విశాఖలోని పీఎంపాలెం గృహనిర్మాణ సంస్థ భూములకు సంబంధించిన సంక్లిష్ట సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.

రైల్వేకోడూరులో 10,500 ఎకరాల సమస్య

రైల్వేకోడూరులో 2013లో జరిగిన డేటా ఎంట్రీ పొరపాటు కారణంగా డికేటీ భూములుగా నమోదైన 10,500 ఎకరాల పట్టా భూముల సమస్యను ఒకటి, రెండు రోజుల్లో పరిష్కరిస్తున్నట్లు జయలక్ష్మి తెలిపారు. అనంతపురంలో 60 -- 70 ఏళ్లుగా రైతులు అనుభవంలో ఉన్నప్పటికీ 22 -- ఏ జాబితాలో చిక్కుకున్న 9,917 ఎకరాల బంజరు భూముల సమస్యను పరిష్కరించడం ద్వారా 4,352 మంది రైతులకు ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు. నెల్లూరు నగరంలో 6,000 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికే 2,600 పట్టాలు పంపిణీ చేశామని, మిగిలిన వాటిని నెలరోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం

మొదటి తరువాయి



నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ'ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వహించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్చార్జి బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ట సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

# సంపాదకీయం

## మనిషిని బట్టి మారుతున్న న్యాయం



మానవుడి జీవితంలో విలువైనవి ఏమంటే విద్య, ఆరోగ్యం వాటి తర్వాత డబ్బు. ప్రస్తుత కాలంలో డబ్బున్న వాడు కోట్లకు పడగెత్తడానికి ఎన్నో రకాల దుర్మార్గాలకు పాల్పడుతున్నాడు. కానీ సామాన్యుడికి మాత్రం అది సంపాదించడం ప్రతిరోజు సమస్యగా పరిణమించుతున్నది. ఆర్థిక సంస్థలైన బ్యాంకులు, జీవిత బీమా సంస్థలు కూడా పేదవాడిని చిన్నచూపు చూస్తాయి, పెద్దవాళ్లను అక్కున చేర్చుకుంటాయి. వాళ్లకు బడా పార్టీల నుండి కోట్ల రూపాయల డిపాజిట్లు అవసరం కావచ్చు. కానీ ప్రతిరోజు బ్యాంకులద్వారా చిన్నచిన్న లావాదేవీలు జరిపే సామాన్యుడు కూడా ముఖ్యమే. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా వివక్ష చూపిస్తుంది. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలపట్ల ఉదారంగా వ్యవహరిస్తుంది. మామూలు వ్యక్తి పట్ల కర్కశంగా ప్రవర్తిస్తున్నది. ఎన్‌సిఎల్‌టి నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ 2016లో ఏర్పడిన ఒక ప్రాధికార సంస్థ. కార్పొరేట్ సంస్థలకు వచ్చే సివిల్ తగవులను రుణ సంబంధ సమస్యలను తీర్చుతుంది. జీ గ్రూప్ సంస్థల అధినేత సుభాష్ చంద్ర తాను ప్రత్యక్షంగా బ్యాంకుల నుండి రుణం తీసుకోకపోయినా 22,657 కోట్ల రూపాయల రుణానికి తన జేబు సంస్థ ఎస్ఎల్ గ్రూపు వారికి గ్యారెంటర్‌గా అంటే వ్యక్తిగత పూచీకత్తుగా సంతకం చేశాడు. తీసుకున్న రుణం తీర్చలేని పరిస్థితుల్లో సుభాష్ చంద్ర ఆ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది. ఈ విధంగా ఆ గ్రూపుకు రుణం ఇచ్చిన వారిలో జీవిత బీమా సంస్థ కెనరా, యూనియన్, ఆక్సిస్, హెచ్‌డిఎఫ్ సి బ్యాంకులు ఉన్నాయి ఎస్ఎల్ గ్రూపు తాను దివాలా తీసినట్లు ప్రకటించి తన రుణ విషయమై ఎన్‌సిఎల్‌టి సెటిల్మెంట్ కోరింది. మొన్న ఆగస్టు 26 నాడు ఎన్‌సిఎల్‌టి సంస్థ సమావేశమై ఆ రుణం మొత్తాన్ని రద్దు చేస్తూ సుభాష్ చంద్ర వద్ద ఉన్న కేవలం 6.25 కోట్ల రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని తీర్పు ఇచ్చింది. మరొక పాతిక లక్షల రూపాయలు ఖర్చుల నిమిత్తమై చెల్లించాలి. సుభాష్ తన ఖాతాలో అంతకుమించి డబ్బులు లేవని చూపించాడు. దాంతో 99.97% రుణాన్ని రద్దు చేస్తూ కేవలం 0.03% చెల్లిస్తే సరిపోతుందని ఎన్‌సిఎల్‌టి సెటిల్మెంట్ తీర్పు చెప్పింది. ఇందుకు సభ్యుల్లో 80.81 శాతం అనుకూలంగా ఓటు వేయడం ఆశ్చర్యకరం. రుణదాతలైన ఎల్ఐసి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు అన్నీ వ్యతిరేకించినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు వారు కోర్టుకు వెళ్లే ఆలోచనతో ఉన్నారు. ఎన్‌సిఎల్‌టికి కార్పొరేట్ సంస్థలపై ఎందుకింత ప్రేమ? సుభాష్ బిజెపి ఎంపి కావడం వల్లనేనా? పారిశ్రామికవేత్తలకు, మీడియా దిగ్గజాలకు, కార్పొరేట్ సంస్థలకు ఎర్రతివాచిపరచి వారి వందల వేల కోట్ల రుణాలు కొట్టివేస్తూ ఇస్తున్న తీర్పులు దేశంలో సగటు మనిషిని ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాయి. పేదవాడు లేదా సామాన్యుడు ఒక నెల ఇఎంఐ కట్టకపోయినా లేదా ఆలస్యమైనా జరిమానా వేయడం, జప్తులు చేయడం లాంటివి చేసే బ్యాంకులు బడాబాబుల వద్ద చేతులెత్తేస్తున్నాయి, మోకరిల్లుతున్నాయి. నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయి. అసలు ఈ రుణమాఫీ సెటిల్మెంట్ కూడా చాలా వ్యూహాత్మకంగా జరిగినట్లు తెలుస్తోంది. ఆయనకు అనుకూలంగా ఓటు వేసిన 80.81 శాతం మందిలో 60 శాతం మంది ఆయన గ్రూపు కంపెనీల సభ్యులే. వారు సహజంగానే సుభాష్ చంద్ర రుణమాఫీకి అనుకూలంగానే ఓటు వేసి తమ మద్దతు తెలిపారు. వ్యతిరేకించిన వారిలో కేవలం ఎల్ఐసి, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు. అవి ఈ రకమైన వేల కోట్ల నష్టం భరించడానికి సిద్ధంగా లేవు. అందుకే అవి న్యాయం కోసం కోర్టుల తలుపు తట్టబోతున్నాయి. ఒక సంవత్సరం క్రితం పారిశ్రామికవేత్త మాజీ ఎంపి టి సుబ్బరామిరెడ్డి విషయంలో కూడా ఎన్‌సిఎల్‌టి ఇదే విధంగా ప్రవర్తించింది. ఆయన గాయత్రీ ప్రాజెక్టుల అధినేత. ఆ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేదని చెప్పి దివాలా తీసినట్లు బ్యాంకులకు తెలిపింది. బ్యాంకుల నుండి రూ. 8100 కోట్ల రుణం తీసుకోగా ఎన్‌సిఎల్‌టి మాత్రం రూ. 5700 కోట్లు మాఫీ చేస్తూ కేవలం రూ. 2400 కోట్లు చెల్లిస్తే చాలు అంటూ వన్ టైం సెటిల్మెంట్ కింద తీర్పు చెప్పింది. రుణాలు ఇచ్చిన కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిస్సహాయంగా తీర్పును అమలు చేశాయి. సామాన్యుడికి సెక్యూరిటీ మొత్తం పై 80% మాత్రమే రుణం మంజూరు చేసే బ్యాంకులు 8100 కోట్లు మంజూరు చేసేటప్పుడు ఏ సెక్యూరిటీ పెట్టుకో లేదా ఎందుకింత పక్షపాతం? ఇది కేవలం బడా బాబుల వరకే పరిమితమా? లిక్కర్ డాన్ విజయ్ మాల్యా విషయంలోనూ అదే జరిగింది. విదేశాలలో విలాసాలలో మునిగితేలుతున్న మాల్యాను కనీసం మన దేశానికి కూడా తిరిగి రప్పించలేక పోతున్నాయి మన చట్టాలు. పైగా తాను రూ. 6,203 కోట్ల రూపాయలు బాకీ పడితే తన నుండి రూ. 14,100 కోట్లు వసూలు చేశారని మాల్యా ఆరోపిస్తున్నాడు, వాపోతున్నాడు. సామాన్యుడి ప్రతి పైసాకు వడ్డీతో సహా ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకులు పలుకుబడి గల పెద్ద మనుషుల విషయంలో చాలా ఉదారంగా ప్రవర్తించడం దారుణం. చివరకు ఈ ఎగవేయబడ్డ లేక అధికారికంగా రుణమాఫీ అయిన డబ్బు మొత్తం పేదలకు భారం అవుతుంది. వారు అందించే ప్రతి సర్వీసుకు చార్జీలు పెంచి వినియోగ దారుడిపై అదనపు భారం వేస్తారు. అంటే బడా బాబులు ఎగ్గొట్టే డబ్బులు పేదలు చెల్లించాల్సి వస్తుందన్నమాట. ఎన్‌సిఎల్‌టి ధర్మాసనం -ఐదుగురు సభ్యులతో కూడిన బెంచ్ మొదటి సెటిల్మెంట్ తీర్పును తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ భవిష్యత్తులో ఆ బెంచ్‌పై ఎన్ని రాజకీయ ఒత్తిడులు ఉంటాయో, అది ఏ రకమైన సెటిల్మెంట్ చేస్తుందో వేచిచూడాల్సిందే. ప్రధాన ప్రతిపక్షం మాత్రం బ్యాంకులకు బాగా గుండు కొట్టించారంటూ వ్యాఖ్యానించింది. ఒక మాల్యా, ఒక సుబ్బరామిరెడ్డి, ఒక సుభాష్ చంద్ర వేల కోట్ల రూపాయలు ఎగవేత వేస్తూ బ్యాంకుల ఆదాయానికి గండి కొడుతుంటే ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ నిమ్మకు నీరెత్తినట్లుంది. ఇంకా ఏ ఏ బ్యాంకులు విలీనం చేయాలా అని, జీవిత బీమా సంస్థలో ఇంకా ప్రైవేటు పెట్టుబడులు ఎలా ప్రోత్సహించాలని ఆలోచిస్తున్నట్లు ఉంది. పేదవారికి, చిరుద్యోగులకు రుణాలు మంజూరు చేయాలంటే గ్యారెంటర్లు కావాలి. అనేక నియమాలు అడ్డొస్తాయి. కానీ పెద్ద వారి విషయంలో అవన్నీ అవసరం లేకుండానే రుణాలు మంజూరు అవుతాయి. నియమాలను తుంగలో తొక్కుతారు. ఒక రైతు అప్పు కోసం బ్యాంకుకు చెప్పులరిగేలా అధికారులు తిప్పుకోవడం చూస్తుంటాం. కార్పొరేట్లకు మాత్రం ఎర్రతి వాచీపరచి గ్యారంటీలు లేకుండా కూడా వేల కోట్లు రుణం మంజూరు చేయగలరు. వడ్డించేవాడు మనవాడైతే పంక్తి చివరన కూర్చున్నా రావలసినవన్నీ వస్తాయేమో!

# అప్పులు.. మోసాలతో.. చిట్వేలి కలవరం!

మొదటి తరువాయి




**రాత్రికి రాత్రే అదృశ్యం**

చిట్వేలి పట్టణంలో కొంతకాలంగా హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్న గిరి అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ఉన్నట్టుండి అందుబాటులో లేకుండా పోయినట్లు తెలుస్తోంది. అప్పులు ఇచ్చిన పలువురు అతని కోసం ఆరా తీసినా ఆచూకీ లభించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో బాధితుల్లో కొందరు శుక్రవారం చిట్వేలి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి తమకు జరిగినట్లు చెబుతున్న ఆర్థిక నష్టంపై ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.

పోలీసులకు అందిన ఫిర్యాదుల ప్రకారం.. హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్న గిరి స్థానికంగా పరిచయాలు పెంచుకుని, తన వ్యాపార అవసరాల పేరుతో పలువురి నుంచి నగదు, బంగారు నగలు తీసుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మొదట వ్యాపారం సజావుగా సాగడంతో అతనిపై నమ్మకం ఏర్పడిందని, ఆ నమ్మకంతోనే కొందరు పెద్ద మొత్తాల్లో డబ్బులు, బంగారు ఆభరణాలు ఇచ్చినట్లు చెబుతున్నారు.

**100 గ్రాములకు పైగా బంగారం?**

తమ వద్ద నుంచి 100 రాములకు పైగా బంగారు నగలు తీసుకెళ్లినట్లు కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. బంగారు కుదువ వ్యాపారం చేసే వారి నుంచి కూడా పరిచయాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని బంగారు ఆభరణాలు తీసుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. వాటిని కుటుంబ సభ్యులకు చూపించి తిరిగి ఇస్తానని చెప్పినప్పటికీ, అనంతరం ఆ వ్యక్తి అందుబాటులో లేకుండా పోయినట్లు వారు పేర్కొన్నట్లు తెలుస్తోంది.

ఇదే సమయంలో మరో మహిళ కూడా తన వద్ద నుంచి 70 గ్రాములకు పైగా బంగారం, రూ.10 లక్షలకు పైగా నగదు తీసుకున్నట్లు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. దీంతో ఈ వ్యవహారం ఒక్కరిద్దరితో పరిమితం కాలేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఒక్కొక్కరుగా బయటకు వస్తున్న బాధితులు**

హోటల్ వ్యాపారి కనిపించకుండా పోయిన విషయం పట్టణంలో వ్యాపార వర్గాల్లో ప్రచారం కావడంతో, గతంలో అతనితో ఆర్థిక లావాదేవీలు జరిపిన పలువురు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యావసర సరుకుల దుకాణదారులు, హోటల్ అనుబంధ వ్యాపారులు తదితరులు కూడా తమకు రావాల్సిన మొత్తాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన ఫిర్యాదులతో పాటు మరికొందరు కూడా పోలీసులను ఆశ్రయించే అవకాశం ఉందన్న చర్చ స్థానికంగా జరుగుతోంది. అయితే వాస్తవంగా ఎంతమంది నుంచి ఎంత మొత్తం నగదు, ఎంత బంగారం తీసుకున్నారు? అన్నది పోలీసుల దర్యాప్తులోనే తేలాల్సి ఉంది.

**అప్పుల ఒత్తిడితోనే అజ్ఞాతంలోకి?**

వ్యాపారం విస్తరించాలనే ఉద్దేశంతో కొందరు తమ స్థాయికి మించి అప్పులు చేయడం, ఒకరి వద్ద తీసుకున్న మొత్తాన్ని మరొకరి బాకీ తీర్చేందుకు వినియోగించడం వంటి పరిణామాలు చివరకు ఆర్థిక సంక్షోభానికి దారితీస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి ఈ హోటల్ వ్యాపారి విషయంలోనూ జరిగిందా? అప్పుల ఒత్తిడి పెరగడంతోనే అందుబాటులో లేకుండా పోయాడా? అన్న అంశాలు పోలీసుల విచారణలో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**అప్పు ఇచ్చిన వారికీ.. కొత్త భయం!**

చిట్వేలి మండలంలోని కొన్ని గ్రామాల్లో వ్యాపారాల పేరుతో పెద్ద మొత్తాల్లో అప్పులు చేసిన వారు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు అప్పులు ఇచ్చిన వారిలో భయాందోళన కలిగిస్తోంది. తాము కష్టపడి కూడబెట్టుకున్న సొమ్మును వడ్డీ వస్తుందనే ఆశతో ఇతరులకు అప్పుగా ఇచ్చిన వారు, ఇప్పుడు అసలు సొమ్ము తిరిగి వస్తుందా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది.

కొంతమంది అప్పులు తీసుకునే సమయంలో ప్రామిసరీ నోట్లు, ఇతర పత్రాలు ఇచ్చినప్పటికీ, గడువు ముగిసిన తర్వాత సొమ్ము అడిగితే తమ పరిస్థితులు చక్కబడే వరకు చెల్లించలేమని చెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొందరు గట్టిగా డబ్బులు అడిగిన వారిని పోలీస్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారనే ఫిర్యాదులు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి.

**అప్పు ఇచ్చినవారినే బెదిరింపులా?**

తమకు రావాల్సిన డబ్బును అడిగితే కాల్ మనీ తరహాలో పోలీసులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారనే ఆరోపణలు కూడా కొందరు అప్పుదారుల నుంచి వినిపిస్తున్నాయి. దీంతో అప్పు ఇచ్చిన వారు ఒకవైపు తమ సొమ్ము తిరిగి వస్తుందో లేదో తెలియక, మరోవైపు బెదిరింపులతో మానసిక ఒత్తిడికి గురవుతున్నామని వాపోతున్నట్లు సమాచారం.

అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఎవరెంత అప్పు తీసుకున్నారు? ఎవరికి ఎంత బకాయి ఉంది? ఎక్కడైనా మోసం జరిగిందా? లేక సాధారణ వ్యాపార లావాదేవీల్లో ఏర్పడిన వివాదాలా? అన్నది సమగ్ర విచారణతోనే తేలాల్సి ఉంది.

**ఐపీ బాటలో మరికొందరు**

హోటల్ వ్యాపారి అజ్ఞాతంలోకి వెళ్లిన ఘటనతో చిట్వేలి మండలంలో పెద్ద మొత్తాల్లో అప్పులు చేసిన మరికొందరిపై కూడా చర్చ మొదలైంది. కొందరు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారనే ప్రచారం జరుగుతుండటంతో అప్పులు ఇచ్చిన వారు తమ సొమ్ము పరిస్థితిపై ఆరా తీస్తున్నారు.

ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు రావడంతో ఈ వ్యవహారంపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసి, నగదు, బంగారు ఆభరణాల లావాదేవీలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే అసలు వ్యవహారం ఎంత వరకు విస్తరించింది? ఇంకా ఎంతమంది బాధితులు ఉన్నారు? అన్నది వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**పోలీసుల దర్యాప్తుతోనే అసలు గుట్టు**


చిట్వేలి పట్టణంలో తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటన ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తత ఎంత అవసరమో మరోసారి గుర్తుచేస్తోంది. నమ్మకమే ఆధారంగా పెద్ద మొత్తాల్లో నగదు లేదా బంగారం ఇతరులకు అప్పగించే ముందు తగిన పత్రాలు, భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మొత్తంగా.. ఓ హోటల్ వ్యాపారి అజ్ఞాతంలోకి వెళ్లిన ఘటనతో మొదలైన ఈ వ్యవహారం ఎక్కడి వరకు వెళు తుంది? ఎంతమంది బాధితులు బయటకు వస్తారు? ఎంత మొత్తంలో నగదు, బంగారం చేతులు మారింది? అన్నదే ఇప్పుడు చిట్వేలిలో హాట్‌టాపిక్‌గా మారింది. పోలీసుల దర్యాప్తు పూర్తయితేనే ఈ ఆర్థిక లావాదేవీల వెనుక ఉన్న అసలు వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి

# సోషల్ మీడియా ఉచ్చులో చిన్నారులు

అరచేతిలో ప్రపంచంగా మారిన ఆధునిక సాంకేతికతతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో, అన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మైనర్ల చేతిలో సోషల్ మీడియా విశృంఖాలకు పరిమితులు లేకుండా పోతున్నాయి. వేగవంతమైన ప్రస్తుత ఆధునిక కాలంలో పిల్లల చదువులకు కేరాఫ్‌గా మారిన సోషల్ మీడియా కొన్ని సందర్భాల్లో పక్కదారి పడుతుండడంతో ఆందోళన పరిస్థితులు నెలకొంటున్నాయి. ముఖ్యంగా అత్యాధునిక ఎఐ సాంకేతికత దూకుడుతో ఆలోచన విధానాలు తగ్గిపోవడమే కాకుండా మానవత్వం పరిమితులు కూడా చెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాకు సంబంధించి పిల్లల వినియోగంపై కట్టడి చేసేలా నిబంధనలు విధించాలనే చర్చ సర్వత్రా ప్రారంభమైంది. స్మార్ట్ ఫోన్ ఇప్పుడు పిల్లల చదువులో కీలక భాగమైంది. విద్యా సంస్థల రోజువారీ కార్యక్రమాలు మొదలుకొని ఆన్‌లైన్ తరగతులు, సమాచార సేకరణ వరకు అన్నింటా డిజిటల్ ప్రపంచం వారికి ఎన్నో వసతులు అందిస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా, షార్ట్ వీడియోలు, సినిమాలు, ఆన్‌లైన్ గేమ్స్, చాట్ ప్లాట్‌ఫామ్‌లు పిల్లల జీవిత్వా చూపిస్తున్న దుష్ప్రభావం ఆందోళన కలిగిస్తోంది.

అశ్లీల చిత్రాలే కాకుండా ఒక వ్యక్తిని ఎలా చంపాలనే విషయాలను కూడా సోషల్ మీడియాలో చూస్తుండడం దురదృష్టకరం. ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ నిర్వీర్యమై న్యూక్లియర్ ఫ్యామిలీలుగా మారుతున్న నేటి సమాజంలో పిల్లలు వినోదం పేరుతో గంటల తరబడి ఫోన్లకు అతుక్కుపోవడం, నిద్రాహార వేళలు మారడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, వ్యక్తిగత సమాచార దుర్వినియోగమవడం, సైబర్ వేధింపులు, లైంగిక వేధింపులు పెరిగిపోవడం. అశ్లీల చిత్రాలపై ఆసక్తి పెరగడం వంటి సమస్యలు నేడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. పిల్లలకు షోషల్ మీడియా చేరువకాకుండా కఠిన నిర్ణయం తీసుకోవాలనే డిమాండ్లు ప్రపంచవ్యాప్తంగా వెలువెత్తుతున్నాయి. సోషల్ మీడియాను నియంత్రించాలనే డిమాండ్ వెనుక తీవ్రమైన పరిస్థితులు నెలకొన్నాయని గణాంకాలు నిరూపిస్తున్నాయి. యునిసెఫ్ తాజా అధ్యయనం ప్రకారం 21 దేశాల్లో 12-17 ఏళ్ల మధ్య వయసున్న సుమారు రెండు కోట్ల మంది పిల్లలు ఏడాది వ్యవధిలో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా లైంగిక వేధింపులకు గురైనట్లు అంచనాలున్నాయి. చిన్నారులు అనుచిత లైంగిక కంటెంట్‌తో లైంగిక సంభాషణలకు, చిత్రాలకు ప్రేరేపితమవుతున్నారు. ఇలాంటి ఘటనల్లో దాదాపు 60 శాతం ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపైనే చోటుచేసుకోవడం గమనార్హం. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే వీటికి



సంబంధించి ఒక శాతం కంటే తక్కువ ఘటనలే ఫిర్యాదులుగా నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సోషల్ మీడియా వినియోగంపై పలు హెచ్చరికలు జారీ చేస్తోంది. కొన్ని నివేదికల ప్రకారం 44 దేశాల్లో సుమారు 2.80 లక్షల మంది యువతపై నిర్వహించిన అధ్యయనంలో సమస్యాత్మక సోషల్ మీడియా వినియోగం 2018లో ఏడు శాతం ఉండగా, 2022 నాటికి 11 శాతానికి పెరిగింది. ఈ లెక్కలు 2026 నాటికి మరింత పెరగడం ఖాయం. నియంత్రణ కోల్పోవడం, సోషల్ మీడియా అందుబాటులో లేకపోతే అసహనం, ఇతర కార్యకలాపాలను నిర్లక్ష్యం చేయడం వంటి లక్షణాలను సమస్యలుగా అధ్యయనంలో పరిగణించారు. నిద్ర, మానసిక ఆరోగ్యం, సామాజిక సంబంధాలపై కూడా దీని ప్రభావం ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు సోషల్ మీడియా నియంత్రణపై పలు దేశాలు చర్యలు తీసుకుంటున్నాయి. మంచికి ఉపయోగపడాల్సిన సోషల్ మీడియా చెడు వ్యసనాలకు వేదికవుతున్న నేపథ్యంలో పిల్లల ఆన్‌లైన్ భద్రతకు సంబంధించి పలు దేశాలు కఠిన నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నాయి. 18 ఏళ్లలోపు పిల్లలు నగ్నచిత్రాలను తీసుకోవడం, చూడటం, ఇతరులకు పంపించడాన్ని సాంకేతికంగా అడ్డుకునేలా మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాల్లోనే భద్రతా వ్యవస్థలను తప్పనిసరి చేసే దిశగా బ్రిటన్ ప్రభుత్వం తాజాగా చట్టం తీసుకురానుంది. పిల్లలు యాపులలోనూ నగ్న కంటెంట్‌ను నిరోధించే చర్యలను వారు పరిశీలిస్తున్నారు. ఆస్ట్రేలియా ఇప్పటికే 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగంపై కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఫ్రాన్స్‌లోనూ 15ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితం చేసే ప్రయత్నాలు జరిగాయి. అమెరికాలోనూ పిల్లల వయసు నిర్ధారణ, రాత్రి వేళల్లో వినియోగ పరిమితులు, నోటిఫికేషన్ల నియంత్రణ వంటి అంశాలపై ఒత్తిడి పెరుగుతోంది. మలేషియా, ఇండోనేషియా, న్యూజిలాండ్, స్పెయిన్, పోర్చుగల్ దేశాల్లో 16 ఏళ్ల లోపు వారు, టర్కీ, గ్రీస్, యుఎఇ దేశాల్లో 15 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా వినియోగంపై నిబంధనలున్నాయి. భారత దేశంలో పలు రాష్ట్రాలు పిల్లలకు సోషల్ మీడియా నియంత్రణపై మార్గాలను అన్వేషిస్తున్నాయి. సోషల్ మీడియా వినియోగంపై పాఠశాలలు, విద్యాసంస్థల్లో అవగాహన, కౌన్సెలింగ్ వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా వినియోగాన్ని నిషేధించే నిర్ణయంపై అడుగులు వేస్తుండడం రాష్ట్ర స్థాయిలో వచ్చిన అత్యంత కఠినమైన ప్రతిపాదనల్లో ఒకటిగా నిలిచింది. కర్ణాటక ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని త్వరలో అమలు చేసి స్ఫూర్తిగా నిలిస్తే, ఇతర రాష్ట్రాలు కూడా ఆ దిశగా పయనించవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వయసు ఆధారిత విధానం ఆలోచిస్తూ 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ప్రవేశాన్ని పరిమితం చేయడంతోపాటు 13- 16 ఏళ్ల మధ్య వారికి వేర్వేరు నియంత్రణలు తీసుకురావాలని పరిశీలిస్తోంది. వయసును ధ్రువీకరించేందుకు డిజిటల్ ఏజ్ టోకెన్ల వంటి సాంకేతిక పరిష్కారాలను ఎపి ప్రభుత్వం పరిశీలిస్తుంది. గోవా, మహారాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై వయసు ఆధారిత నియంత్రణలపై అధ్యయనం చేస్తున్నాయి. తెలంగాణలో దీనికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయాలు వెలుకవడకపోయినా ఆన్‌లైన్ బాలల లైంగిక దోపిడీ కేసులపై పోలీసు వ్యవస్థ చర్యలు చేపడుతోంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపడుతున్న దాడుల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి వేదికలను నేరగాళ్లు ఉపయోగిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సంయుక్తంగా పిల్లలపై జరుగుతున్న ఆన్‌లైన్ అశ్లీల వీడియోల ప్రచారం, సైబర్ మోసాలపై వరుసగా ప్రత్యేక ఆపరేషన్లు చేపట్టాయి. జూన్ 18, 2025న హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఏకకాలంలో దాడులు చేసి, చైల్డ్ సెక్సువల్ పై 15 మందిని అరెస్ట్ చేసి, 34 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. సోషల్ మీడియాను పిల్లల నుంచి పూర్తిగా దూరం చేయడమా? లేక దాన్ని సురక్షితంగా ఉపయోగించేలా చేయడమా? అనేది కీలకంగా మారుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల తాజా చర్యలు రెండో మార్గానికే ఎక్కువ ప్రాధాన్యతిస్తున్నాయి. పిల్లల చేతిలోని స్మార్ట్ ఫోన్లను లాక్కోవడం కంటే, వారి చేతిలో ఉన్న డిజిటల్ ప్రపంచానికి భద్రతా కవచం ఏర్పాటు చేయడం ప్రభుత్వాలు, టెక్నాలజీ సంస్థలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల సంయుక్త బాధ్యతలుగా మారబోతున్నాయి.

# రాజీ మార్గంలో సత్వరమే కేసుల పరిష్కారం

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. వాసు

**కర్నూలు సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గంలో, ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సత్వరమే పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన వేదికగా నిలుస్తుందని ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి, పూర్తి అదనపు బాధ్యతలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. వాసు తెలిపారు. సెప్టెంబరు 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లపై శుక్రవారం న్యాయవాదులు, పోలీసు అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో వివాదాలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పి. వాసు తెలిపారు. కేసుల పరిష్కారానికి న్యాయపరమైన ఖర్చులు, సుదీర్ఘ విచారణ భారం లేకుండా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. లోక్ అదాలత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత కొన్ని రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి లోక్ అదాలత్ ప్రాధాన్యాన్ని వివరించినట్లు పేర్కొన్నారు.



ఉమ్మడి జిల్లాలోని న్యాయమూర్తులతో ప్రత్యక్షంగా, వీడియో సమావేశాల ద్వారా సమీక్షలు నిర్వహించి కేసుల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.

రెండు అదాలత్‌లలో భారీగా కేసుల పరిష్కారం

ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన తొలి జాతీయ లోక్ అదాలత్‌లో 40,049 కేసులను పరిష్కరించి రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచినట్లు పి. వాసు తెలిపారు. ఇందులో 482 సివిల్ కేసులు, 38,997 క్రిమినల్ కేసులు, 187 మోటారు ప్రమాద కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. మోటారు ప్రమాద కేసుల్లో బాధితులకు రూ.12,83,49,000 నష్టపరిహారం ఇప్పించినట్లు వెల్లడించారు. జూలైలో నిర్వహించిన రెండో జాతీయ లోక్ అదాలత్‌లో 67,539 కేసులను పరిష్కరించి రాష్ట్రంలో మూడో స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. ఇందులో 423 సివిల్ కేసులు, 67,531 క్రిమినల్ కేసులు, 200 మోటారు ప్రమాద కేసులు పరిష్కరించగా, బాధితులకు రూ.15,11,43,507 నష్టపరిహారం ఇప్పించినట్లు వివరించారు.

ఇలా లోక్ అదాలత్‌ను ఆశ్రయించాలి

తమ వివాదం స్వభావం, కోరుతున్న పరిష్కారం ఏమిటో ముందుగా తెలుసుకోవాలని పి. వాసు సూచించారు. అవసరమైన సమాచారం, సహాయం కోసం సమీపంలోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు. సంబంధిత కేసును లోక్ అదాలత్‌లో విచారించేందుకు అవకాశం ఉందా లేదా అనే విషయాన్ని న్యాయ సేవాధికార సంస్థ తెలియజేస్తుందని చెప్పారు.

కేసును లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటే ఇరుపక్షాలు ప్రక్రియలో పాల్గొని సామరస్యపూర్వక పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరితే దానిని చట్ట ప్రకారం నమోదు చేసి, సంబంధిత అధికారి ద్వారా అవార్డు జారీ చేస్తారని పి. వాసు వివరించారు. సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పట్టుదలతో పరిశోధన.. సిద్ధంశెట్టి మహేశ్వరికి డాక్టరేట్



**చిట్వేలు, సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** యోగి వేమన విశ్వవిద్యాలయంలో అనువర్తిత గణిత శాస్త్రంలో పరిశోధన చేస్తున్న సిద్ధంశెట్టి మహేశ్వరికి డాక్టరేట్ లభించింది. అనువర్తిత గణిత శాస్త్ర విభాగంలో ఆచార్య గంద్రకోట కాత్యాయని పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు. సచ్ఛిద్ర మాధ్యమంతో నిండిన పరివేష్టిత ప్రాంతంలో అయస్కాంత జలగతిక ప్రవాహం, ఉష్ణ బదిలీపై సంఖ్యా అధ్యయనం అనే అంశంపై సిద్ధంశెట్టి మహేశ్వరి పరిశోధన చేశారు. ఈ అంశంపై నిర్వహించిన పరిశోధనలో పలు కీలక అంశాలను అధ్యయనం చేసి, వాటిని విశ్లేషించారు. పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను యోగి వేమన విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణా అధికారి ఆచార్య టి. లక్ష్మి ప్రసాద్ ప్రకటించారు. పరిశోధన సమయంలో ఆచార్య గంద్రకోట కాత్యాయని అందించిన మార్గదర్శకత్వంతో తన పరిశోధనను పూర్తి చేసినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన సిద్ధంశెట్టి మహేశ్వరిని విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ, ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాస్, అనువర్తిత గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, ఎంయస్సీ విద్యార్థులు, మిత్రులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిశోధన రంగంలో పట్టుదలతో ముందుకు సాగి డాక్టరేట్ సాధించడం అభినందనీయమన్నారు. ఎంచుకున్న అంశంపై క్రమంగా అధ్యయనం చేసి పరిశోధనను పూర్తి చేయడం ద్వారా సిద్ధంశెట్టి మహేశ్వరి తన ప్రతిభను చాటుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పరిశోధన రంగంలో మరిన్ని విజయాలు సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టరేట్ సాధించిన మహేశ్వరికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు

-మంత్రి సవిత

-మాస్టర్ వీవర్ ఇచ్చే ధ్రువీరణ పత్రం, వేతన వివరాలు ఇస్తే సరిపోతుందన్న సవిత

-బ్యాంక్ స్టేట్‌మెంట్ సేకరణలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి

-అర్హులైన నేతన్నలందరికి పింఛన్లు ఇస్తామని హామీ



**అమరావతి, సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'నేతన్న భరోసా' పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో అత్యంత కీలకమైన నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంక్ ఖాతా సమర్పించాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్‌కు ప్రత్యామ్నాయంగా సంబంధిత మాస్టర్ వీవర్ (సొసైటీ/యజమాని) ఇచ్చే ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాల పత్రాన్ని అందిస్తే సరిపోతుందని మంత్రి స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ల సేకరణలో అర్హులైన చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఈ సులభతర నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని, నేతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందోనని అన్నారు

## వెలిగొండ పునరావాస కాలనీల్లో వసతుల కల్పన వేగవంతం చేయాలి

-తోకపల్లి, ఇడుపూరు-2 లే-అవుట్లను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు.

-నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశం.



**మార్కాపురం,సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్కాపురం సమీపంలోని తోకపల్లి, ఇడుపూరు–2 పునరావాస లేఅవుట్లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లే–అవుట్లలో అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుదీకరణ, డ్రైనేజీ నిర్మాణాలు మరియు ఇతర ప్రాథమిక వసతుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. నిర్వాసితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను సత్వరమే అందుబాటు లోకి తీసుకురావాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, ఆవాసాలను లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు మార్కాపురం ఆర్డీవో వెంకట శివరామి రెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) అబుతాలిం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత

హిందూపురం రైల్వే స్టేషన్‌లో 50 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు



**శ్రీ సత్యసాయి సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** గంజాయి అక్రమ రవాణాపై అందిన సమాచారంతో హిందూపురం రైల్వే స్టేషన్‌లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. భువనేశ్వర్ నుంచి వస్తున్న ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో హిందూపురం డీఎస్పీ కె.వి. మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రైల్వే జీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి సుమారు 50 మంది పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్‌తో రైలులోని పలు బోగీల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల లగేజీతో పాటు అనుమానాస్పద వస్తువులను పరిశీలించారు. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన ఓ వ్యక్తిపై అనుమానం రావడంతో అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతడి వద్ద ఉన్న సూట్‌కేస్‌ను పరిశీలించగా ఏడు ప్యాకెట్లలో సుమారు 100 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయితో పాటు సూట్‌కేస్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కె.వి. మహేష్ తెలిపారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు, ఈ అక్రమ రవాణా వెనుక ఎవరైనా ఉన్నారా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రైళ్లలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. విస్తృత తనిఖీలతో రైల్వే ప్రయాణికుల్లో భద్రతపై అవగాహన పెరిగింది.

# సంక్షేమం కోసం కుటుంబాలు విడిపోవద్దు...

-ఫ్యామిలీ యూనిట్‌కే ప్రాధాన్యం-సీఎం చంద్రబాబు

-కొత్త పెన్షన్ల జారీకి ముందే కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచన

-యానాటి కొండ సామాజిక వర్గానికి ఎస్టీలకు కల్పించే ప్రయోజనాలు వర్తింపు

-అసంపూర్తిగా ఉన్న కాపు కార్పొరేషన్ భవనాలను పూర్తి చేయాలని ఆదేశం

-సంక్షేమం నుంచి కుటుంబ సాధికారత దిశగా పాలన సాగాలని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



**అమరావతి, సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం కుటుంబాలు చిన్న చిన్న యూనిట్లుగా విడిపోవడాన్ని నిరుత్సాహపరచాలని, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలన్నింటినీ 'ఫ్యామిలీ యూనిట్' ప్రాతిపదికనే అమలు చేయాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పెద్ద కుటుంబానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆ కుటుంబానికి ఎక్కువ ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. నేడు అమరావతిలో జరిగిన 8వ కలెక్టర్ల సమావేశంలో రెండో రోజున, సూపర్–6 పథకాల అమలుపై ఆయన సమీక్ష నిర్వహించి, పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయాలన్న సీఎం**

కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియకు ముందే రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సీఎం సూచించారు. అయితే, ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులను యథాతథంగా కొనసాగించాలని స్పష్టత ఇచ్చారు. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం కుటుంబాలు విడిపోవడం సమాజానికి మంచిది కాదని, పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలని అన్నారు. దీనికి అనుగుణంగానే అధికారులు కార్యాచరణ రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కుటుంబంలో ఎంత మంది సభ్యులుంటే అంతమందికీ తలసరి ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందించేలా చూడాలని చెప్పారు.

**ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యం**

రాష్ట్రంలో ఇప్పటివరకు సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేయగా, అందులో రూ.75 వేల కోట్లు కేవలం పెన్షన్లకే కేటాయించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఇకపై కేవలం సంక్షేమంతో ఆగిపోకుండా, కుటుంబాలను సాధికారత వైపు నడిపించే 'వెల్ఫేర్ టు ఎంపవరింగ్ ఫ్యామిలీస్' విధానంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సెర్ప్, మెప్మా ద్వారా 'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేసి, ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**యానాటి కొండ వర్గానికి ఎస్టీ ప్రయోజనాలు**

ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని యానాటి కొండ సామాజిక వర్గాన్ని ఎస్టీల్లో చేర్చాలనే దీర్ఘకాల డిమాండ్‌ను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, ఒక సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే అధికారం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, అయితే ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు వారికి అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.

బుడగజంగాల తరహాలోనే, యానాటి కొండ సామాజిక వర్గానికి కూడా ఎస్టీలకు వర్తించే అన్ని సంక్షేమ ప్రయోజనాలను అందించాలని తక్షణమే ఆదేశాలు జారీ చేశారు.

కాపు కార్పొరేషన్ భవనాలను వెంటనే పూర్తి చేయాలి

అదేవిధంగా రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న కాపు కార్పొరేషన్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని, వక్ఫ్ ఆస్తుల ద్వారా ఆదాయం పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు

## 8వ జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో పాల్గొన్న బాపట్ల కలెక్టర్, జిల్లా ఎస్పీ



**బాపట్ల, జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11, డ్రీమ్ టైమ్స్:** అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 8వ జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సు రెండవ రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని పరిస్థితులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పటిష్టమైన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో 'శిరోరక్ష – ప్రాణరక్ష' కార్యక్రమం పోషిస్తున్న ముఖ్య భూమిక తదితర అంశాలను ప్రభుత్వానికి నివేదించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

# కంటి మందు చుక్కల సీసాలను ఎక్కువ రోజులు వాడుతున్నారా.. జాగ్రత్త!



కంటి సమస్యలకు ఉపయోగించే మందు చుక్కల సీసాపై ఉన్న గడువు తేదీని మాత్రమే చూసి వాటిని నెలల తరబడి ఉపయోగించడం సరికాదని నిపుణులు సూచిస్తున్నారు. సీసాను ఒకసారి తెరిచిన తర్వాత మందు గాలి, పరిసర వాతావరణానికి గురవుతుంది. అంతేకాకుండా సీసా చివరి భాగం కనురెప్పలు, కంటి వెంట్రుకలు లేదా చేతులకు తగిలితే బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు మందులోకి చేరే అవకాశం ఉంటుంది.

**నెలరోజుల తర్వాత వద్దు..**

సాధారణంగా బహుళ వినియోగ కంటి మందు చుక్కల సీసాను తెరిచిన 28 నుంచి 30 రోజుల్లోపు పడేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సీసాపై ముద్రించిన గడువు తేదీ ఇంకా ముగియకపోయినా.. తెరిచిన తర్వాత నిర్ణీత వ్యవధి పూర్తయితే దాన్ని ఉపయోగించకూడదు. మందు కలుషితమైతే దాని ప్రభావం తగ్గడంతోపాటు కంటిలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కార్నియాకు కూడా ఇన్ఫెక్షన్ సోకే అవకాశం ఉంది.

**ఒక్కసారి వాడే వాటిపై..**

సంరక్షక పదార్థాలు లేని ఒక్కసారి ఉపయోగించే చిన్న సీసాలను ఎక్కువకాలం నిల్వ చేయకూడదు. సాధారణంగా వాటిని తెరిచిన 24 గంటల్లోపు పడేయాలని సూచిస్తారు. కొన్ని మందులను తెరిచిన వెంటనే ఉపయోగించి మిగిలిన ద్రావణాన్ని పడేయాల్సి ఉంటుంది. అందువల్ల ఆయా మందులపై తయారీదారు ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

**తేదీ రాసుకోవడం మంచిది**


కంటి మందు సీసాను తెరిచిన వెంటనే ఆ తేదీని సీసాపై రాసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. మందు వేసేటప్పుడు సీసా చివర భాగం కంటికి లేదా ఇతర ఉపరితలాలకు తగలకుండా జాగ్రత్తపడాలి. మందులను సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడంతోపాటు, వైద్యుడు సూచించిన విధంగానే ఉపయోగించాలి. ముఖ్యంగా గ్లాకోమా వంటి కంటి సమస్యలకు మందులు వాడేవారు ఈ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కంటి చూపు మసకబారకుండా ఉండాలంటే ఇవి తింటే చాలు.. రెండో రోజు నుంచే కళ్లద్దాలు తీసేస్తారు...



కంటి చూపు మసకబారకుండా, మయోపియా సమస్యను నివారించడానికి మీ జీవన శైలిలో కొన్ని మార్పులు చేస్తే చాలు. ముఖ్యంగా, తగినంత వెలుతురులో స్క్రీన్లు చూడటం, కళ్లకు చల్లటి గుడ్డలతో సేదదీర్చడం, బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం, నేత్ర వ్యాయామాలు చేయడం వలన కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుకంటి చూపు మసకబారకుండా, మయోపియా సమస్యను నివారించడానికి మీ జీవన శైలిలో కొన్ని మార్పులు చేస్తే చాలు. ముఖ్యంగా, తగినంత వెలుతురులో స్క్రీన్లు చూడటం, కళ్లకు చల్లటి గుడ్డలతో సేదదీర్చడం, బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం, నేత్ర వ్యాయామాలు చేయడం వలన కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు .ప్రధానంగా, ఎల్లప్పుడూ తగినంత వెలుతురు ఉన్న ప్రాంతంలోనే స్క్రీన్లను ఉపయోగించడం అలవరచుకోవాలి. రాత్రిపూట చీకటిలో స్క్రీన్లు చూడాల్సి వస్తే, కంటి డాక్టరు సలహా మేరకు "కాంట్రాస్ట్ రిడక్షన్ లెన్సెస్" వాడటం మంచిది. అలాగే, రోజుకు రెండు మూడు సార్లు కళ్ళపై చల్లటి గుడ్డలతో ఐదు నిమిషాల పాటు సేదదీర్చడం కంటి కండరాలను విశ్రాంతి పరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. క్యారెట్, ఆకుకూరలు వంటి బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కంటి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వెలుతురులో స్క్రీన్ల వాడకం: సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు వంటి స్క్రీన్లను ఉపయోగించేటప్పుడు ఎల్లప్పుడూ తగినంత వెలుతురు ఉన్న ప్రదేశంలోనే ఉండాలి. గదిలో అన్ని లైట్లు వేసి ఉన్నప్పుడు చూడటం మంచిది. చీకటిలో స్క్రీన్లు చూడటం తప్పనిసరి అయితే, కంటి వైద్యుల సలహా మేరకు "కాంట్రాస్ట్ రిడక్షన్ లెన్సెస్" ఉపయోగించడం వల్ల కంటికి కలిగే నష్టాన్ని తగ్గించుకోవచ్చుచల్లటి గుడ్డలతో కూల్ చేయడం: రోజుకు రెండు మూడు సార్లు, ప్రతిసారీ ఐదు నిమిషాల పాటు కళ్ళపై చల్లటి, తడి గుడ్డలను లేదా టిష్యూ పేపర్లను ఉంచుకోవడం వల్ల కంటి కండరాలకు విశ్రాంతి లభిస్తుంది. స్క్రీన్ల వల్ల కలిగే ఒత్తిడి, సంకోచం తగ్గుతుంది. చల్లటి నీటికి కండరాలు వేగంగా విశ్రాంతి పొందుతాయి, ఇది కళ్ళ మంటలు, నీళ్లు కారడం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది.

# బరువు తగ్గాలనుకునేవారికి ఇవే బెస్ట్ వ్యాయామాలు..!



బరువు తగ్గాలనుకునేవారు ఆహార నియంత్రణతోపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. కార్డియో వ్యాయామాలు కేలరీలను ఖర్చు చేయడంలో సహాయపడతాయి. అయితే ఎక్కువ తీవ్రతతో చేసే వ్యాయామమే ఉత్తమమని భావించడం సరికాదని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువకాలం కొనసాగించగలిగే, శరీరంపై అధిక ఒత్తిడి కలిగించని వ్యాయామాలను ఎంచుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

వాకింగ్ బెస్ట్..

బరువు తగ్గేందుకు వాకింగ్ సులభమైన, ప్రభావవంతమైన వ్యాయామాల్లో ఒకటి. కీళ్లపై ఒత్తిడి తక్కువగా ఉండటంతో దీన్ని క్రమం తప్పకుండా చేయవచ్చు. సాధారణ నడకతోపాటు ట్రెడ్‌మిల్‌పై ఇన్‌క్లైన్ వాకింగ్ చేస్తే కేలరీల ఖర్చు పెరగడంతోపాటు కాళ్లు, గ్లూట్స్ కండరాలు చురుకుగా పనిచేస్తాయి. తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు ఖర్చు చేయాలనుకునేవారికి స్టెయిర్‌మాస్టర్ కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

స్విమ్మింగ్, సైక్లింగ్..

స్విమ్మింగ్ మొత్తం శరీరానికి వ్యాయామాన్ని అందించే తక్కువ ప్రభావం కలిగిన కార్డియో. ముఖ్యంగా అధిక బరువు ఉన్నవారికి ఇది మంచి ప్రత్యామ్నాయం. సైక్లింగ్ కూడా కీళ్లపై తక్కువ ఒత్తిడితో ఎక్కువసేపు చేయగలిగే వ్యాయామం. ఇది కాళ్ల కండరాల ఓర్పును పెంచడంలో సహాయపడుతుంది.

పరుగులు, జంప్ రోప్..

పరుగెత్తడం ద్వారా ఎక్కువ కేలరీలు ఖర్చు చేయవచ్చు. అయితే కీళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో అధిక బరువు ఉన్నవారు జాగ్రత్తగా చేయాలి. జంప్ రోప్ కూడా అధిక కేలరీలను ఖర్చు చేయగలిగినప్పటికీ ఇది హై ఇంపాక్ట్ వ్యాయామం కావడంతో ప్రతిరోజూ ఎక్కువసేపు చేయడం అందరికీ అనుకూలం కాదు. హెచ్‌ఐఐటీని కూడా పరిమితంగా చేయాలి. అధికంగా చేస్తే అలసట, రికవరీ సమస్యలు రావచ్చు.

క్యాలరీ డెఫిసిట్ ముఖ్యం..

బరువు తగ్గడంలో వ్యాయామంతోపాటు క్యాలరీ డెఫిసిట్ కీలక పాత్ర పోషిస్తుంది. వ్యాయామం చేసినా రోజువారీగా తీసుకునే కేలరీలు ఖర్చు చేసే కేలరీల కంటే ఎక్కువగా ఉంటే బరువు తగ్గడం కష్టమే. అందుకే శరీరానికి అనుకూలంగా ఉండే వాకింగ్, ఇన్‌క్లైన్ వాకింగ్, స్విమ్మింగ్ లేదా సైక్లింగ్ వంటి వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడంతోపాటు ఆహారాన్ని నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కండరాల పెరుగుదలకు ఇదే బెస్ట్ డైట్..



కండరాలను పెంచుకోవాలంటే వ్యాయామంతోపాటు సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. శరీర బరువులో ప్రతి కిలోకు రోజుకు 1.6--2.2 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుడ్లు, పనీర్, టోఫు, చికెన్, చేపలు, గ్రీక్ పెరుగు, పప్పులు వంటి ప్రోటీన్ పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. ఓట్స్, బ్రౌన్ రైస్, చిలగడదుంప, క్వినోవా వంటి కార్బోహైడ్రేట్లు వ్యాయామానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. వ్యాయామానికి ముందు అరటిపండు లేదా టోస్ట్ వంటి తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవచ్చు. వ్యాయామం తర్వాత ప్రోటీన్‌తోపాటు కార్బోహైడ్రేట్లు తీసుకోవడం కండరాల పునరుద్ధరణకు తోడ్పడుతుంది. రోజుకు తగినంత నీరు తాగడంతోపాటు 7--8 గంటల నిద్ర కూడా అవసరం. కేవలం ప్రోటీన్‌పైనే ఆధారపడకుండా ఆహారం, వ్యాయామం, విశ్రాంతిని సమతుల్యంగా పాటిస్తే కండరాల పెరుగుదలకు మెరుగైన ఫలితాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# బిజినెస్

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

**రూ.2,620 వరకు పతనమైన పసిడి**

**కిలో వెండిపై రూ.10 వేల తగ్గుదల**




**హైదరాబాద్, సెప్టెంబరు 11:**
బంగారం, వెండి ధరలు శుక్రవారం భారీగా తగ్గి కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో పాటు బులియన్ మార్కెట్‌లో నమోదైన మార్పుల కారణంగా పసిడి, వెండి ధరల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ. 2,400 తగ్గి రూ. 1,40,150కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 2,620 తగ్గి రూ. 1,52,890 వద్ద కొనసాగుతోంది. ఇటీవల వరుసగా పెరిగిన బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గడంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు వెండి ధర కూడా భారీగా క్షీణించింది. కిలో వెండిపై ఏకంగా రూ. 10,000 తగ్గడంతో ధర రూ. 2,45,000కు చేరింది. పండుగల సీజన్‌కు ముందు బంగారం, వెండి ధరల్లో ఈ స్థాయిలో తగ్గుదల రావడం వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే ధరలు అమల్లో ఉండనున్నాయి. రానున్న రోజుల్లో అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, డాలర్ మారకపు విలువ, బులియన్ మార్కెట్ ధోరణులను బట్టి ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## యూపీఐ చెల్లింపుల్లో కొత్త 'ట్యాప్ అండ్ పే' విధానం

**క్యూఆర్ కోడ్ స్కాన్ అవసరం లేకుండానే చెల్లింపులు**

**ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీతో మరింత వేగవంతమైన లావాదేవీలు**




న్యూఢిల్లీ,
: దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో యూపీఐ లావాదేవీల విధానంలో మరో కీలక మార్పు రానుంది. ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగిస్తున్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానానికి బదులుగా 'ట్యాప్ అండ్ పే' సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో ప్రతి నెలా 20 బిలియన్లకు పైగా యూపీఐ లావాదేవీలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో చెల్లింపులను మరింత సులభతరం చేయడానికి ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే దుకాణాలు, షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ బండ్లు వంటి చోట్ల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం ఉండదు. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌ను లేదా ఎన్ఎఫ్‌సీ సపోర్ట్ ఉన్న పరికరాన్ని చెల్లింపు యంత్రానికి దగ్గరగా ట్యాప్ చేస్తే చెల్లింపు పూర్తవుతుంది. ప్రస్తుతం కొన్ని బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు ఈ సాంకేతికతపై ప్రయోగాలు నిర్వహిస్తున్నాయి. రాబోయే రెండు నుంచి మూడు సంవత్సరాల్లో ఈ విధానం దేశవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో యూపీఐ చెల్లింపులు మరింత వేగవంతంగా, సురక్షితంగా మారడంతో పాటు డిజిటల్ లావాదేవీలకు కొత్త ఊపు లభించే అవకాశం ఉంది.

## అక్టోబర్ 9 నుంచి ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్?

**-సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం**

**-బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు తగ్గింపు అవకాశం**




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:**
ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ నిర్వహించే 'బిగ్ బిలియన్ డేస్' సేల్ కోసం వినియోగదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కావచ్చంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఫ్లిప్‌కార్ట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రచారంలో ఉన్న వివరాల ప్రకారం యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులతో కొనుగోళ్లు చేసే వినియోగదారులకు 10 శాతం వరకు తక్షణ తగ్గింపు లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లు అందించే అవకాశం ఉందని వినియోగదారులు అంచనా వేస్తున్నారు. ప్రతి ఏడాది పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఫ్లిప్‌కార్ట్ 'బిగ్ బిలియన్ డేస్' సేల్‌ను నిర్వహిస్తుంటుంది. ఈ సేల్ సందర్భంగా లక్షలాది ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.
మరోవైపు ఫ్లిప్‌కార్ట్‌కు పోటీగా అమెజాన్ కూడా అక్టోబర్‌లో ప్రత్యేక సేల్ నిర్వహించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.
అయితే రెండు సంస్థలు అధికారికంగా తేదీలను ప్రకటించిన తర్వాతే సేల్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన లేడీ సెహ్వాగ్..!

**చరిత్ర సృష్టించిన షఫాలీ వర్మ**

**ఆసియాకప్ సెమీస్‌లో హాఫ్ సెంచరీ**

**స్మృతి మంధాన రికార్డు బద్దలు**



ఉమెన్స్ ఆసియా కప్ 2026 సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై భారత్ ఘనవిజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం దుబాయ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో టీమిండియా ఓపెనింగ్ బ్యాటర్ షఫాలీ వర్మ .. విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అలరించింది. దీంతో మహిళల ఆసియాకప్ 2026లో ఫైనల్ బెర్తు సాధించిన తొలి జట్టుగా భారత్ నిలిచింది. ఈ మ్యాచులో షఫాలీ.. 40 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 64 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుంది. అంతేకాకుండా పలు రికార్డులను ఆమె బద్దలు కొట్టింది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో అంతర్జాతీయ మహిళల టీ20లలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధానను దాటి షఫాలీ నంబర్ 1 స్థానానికి చేరుకుంది. స్మృతి మంధాన 18 ఇన్నింగ్స్‌ల్లో 590 పరుగులతో అగ్రస్థానంలో ఉండేది. కానీ షఫాలీ వర్మ 20 ఇన్నింగ్స్‌లలో 151.67 సంచలన స్ట్రైక్ రేట్‌తో మొత్తం 593 పరుగులతో స్మృతిని అధిగమించింది. ఈ జాబితాలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (465 పరుగులు) మూడో స్థానంలో ఉండగా, జెమిమా రోడ్రిగ్స్ (345), రిచా ఘోష్ (231) తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఇక మ్యాచ్ ముగిసిన అనంతరం షఫాలీ వర్మ దుబాయ్‌లోని తీవ్రమైన వాతావరణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "గ్రౌండ్‌లో హ్యుమిడిటీ (ఉక్కపోత) విపరీతంగా ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కొన్ని క్షణాల్లో నాకు అసలు ఊపిరి కూడా ఆడలేదు. ఒకేసారి ఎక్కువగా శ్వాస తీసుకుంటూ ఇన్నింగ్స్ నిర్మించేందుకు ప్రయత్నించా. తొలి 6 ఓవర్లలో పరుగులు చేయడం సులభం కాబట్టి పవర్ ప్లేలో ఫోర్లు, సిక్సర్లు బాది భారీ స్కోరు సాధించడమే నా బాధ్యత అని భావించి ఆడాను" అని షఫాలీ తెలిపింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. అనంతరం బంగ్లాదేశ్ 20 ఓవర్లలో కేవలం 7 వికెట్ల నష్టానికి 109 పరుగులు మాత్రమే చేసి, 40 రన్స్ తేడాతో ఓడిపోయింది. నేడు శ్రీలంక, పాకిస్థాన్ జట్ల మధ్య రెండో సెమీస్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టుతో భారత్.. సెప్టెంబర్ 13న ఫైనల్‌లో తలపడనుంది.

## షేర్లపై ధోనీకి ఆసక్తి లేదు.. వాటా అంశంపై అతడు మాతో మాట్లాడలె..!




భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ భవితవ్యంపై అనిశ్చితి కొనసాగుతుండగా.. తదుపరి చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ అతడేనా? అనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ఈ ఉత్కంఠ కొనసాగుతుండగానే ధోనీ ఫ్రాంచైజీలో వాటా కొన్నాడనే వార్తలు ఇటీవల వైరలయ్యాయి. దాంతో ఈ విషయంపై ఫ్రాంచైజీ స్పందించింది. అసలు ధోనీకి తమను ఈ విషయం అడగలేదని, అతడికి ఆసక్తి కూడా లేదని వెల్లడించింది సీఎస్కే. అయితే.. మహీ భాయ్ మాత్రం వాటా కొనాలని భావించినట్టు కొన్ని కథనాలు చెబుతున్నాయి. ఐపీఎల్‌లోనూ సారథిగా చెరగని ముద్ర వేసిన మహేంద్ర సింగ్ ధోనీ సీఎస్కేలో వాటా కొన్నాడనే వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఆరంభ సీజన్ నుంచి చెన్నై జట్టుకు కొండంత ఆస్తిలా మారిన ధోనీకి ఫ్రాంచైజీలో వాటా ఉందని కథనాలు రాగా యాజమాన్యం మాత్రం అదేం లేదంటోంది. ఫ్రాంచైజీలో వాటా కావాలని ధోనీ ఎప్పుడూ అడగలేదు. ఈ విషయాన్ని మేము చర్చించలేదు. వాటా అంశంపై యజమాని ఎన్ శ్రీనివాసన్‌తో ధోనీ మాట్లాడినట్టు కూడా మాకు తెలియదు అని సీఎస్కే అధికారి ఒకరు మీడియాతో అన్నారు. కానీ, ఆయన చెబుతున్నది అవాస్తమని, సీఎస్కే షేర్లు ధోనీ కొన్నాడని కొన్ని కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవేట్‌గా కొన్నాడా..?
చెన్నై సూపర్ కింగ్స్ షేర్లను అమ్మకానికి పెట్టినప్పుడు ధోనీ కొన్నాడట. అయితే.. బహిరంగ మార్కెట్లో మాత్రం ఫ్రాంచైజీ తమ షేర్లను విక్రయించలేదు. మరి.. అలాంటప్పుడు తాలా ఎలా కొన్ని షేర్లను కొన్నాడు? అనే సందేహం వస్తుంది అందరికి. మార్కెట్ జాబితాలో సీఎస్కే కంపెనీ రిజిస్టర్ కానందున.. ప్రైవేట్‌గా ధోనీ వీటిని కొన్నట్టు సమాచారం.
క్రిక్‌బజ్ కథనం ప్రకారం ఈ మాజీ కెప్టెన్ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నాయి. వాటాదారుల పరంగా చూస్తే ధోనీ వద్ద ఉన్నవి చాలా తక్కువ. ప్రస్తుతం సీఎస్కే షేర్ల విలువ.. రూ. 37.94 కోట్లు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ధోనీ ఈ నెలాఖరున స్వదేశం రానున్నాడు. అనంతరం చెన్నై తదుపరి కోచ్‌ను ఖరారు చేయడంలో ఫ్రాంచైజీతో చర్చించనున్నాడు మహీ భాయ్.

## యూఎస్ ఓపెన్ మహిళల ఫైనల్లో రిబకినా-సబలెంకా పోరు

**టైటిల్ కోసం టాప్-2 ఆటగాళ్ల మధ్య హోరాహోరీ**

**హ్యాట్రిక్‌పై సబలెంకా గురి.. నంబర్‌వన్ ర్యాంక్‌పై రిబకినా కన్ను**



**న్యూయార్క్**
యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ టాప్-2 ఆటగాళ్లు అరినా సబలెంకా, ఎలినా రిబకినా తలపడనున్నారు. సెమీఫైనల్స్‌లో ప్రత్యర్థులపై అద్భుత విజయాలు నమోదు చేసిన ఇద్దరూ తుది పోరుకు అర్హత సాధించారు. దీంతో శనివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌పై టెన్నిస్ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కజకిస్థాన్‌కు చెందిన రెండో సీడ్ ఎలినా రిబకినా సెమీస్‌లో అమెరికా స్టార్ కోకో గాఫ్‌ను 3-6, 6-4, 6-4తో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. తొలి సెట్ కోల్పోయినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండు సెట్లు గెలిచి విజయాన్ని సొంతం చేసుకుంది. మరోవైపు ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ అరినా సబలెంకా సెమీస్‌లో అమెరికన్ ప్లేయర్ జెస్సికా పెగులాపై 7-5, 6-2తో విజయం సాధించింది. ప్రస్తుతం 99 వారాలుగా ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్న సబలెంకా వరుసగా మూడోసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. అయితే రిబకినాకు ఈ ఫైనల్ మరింత కీలకంగా మారింది. ప్రస్తుతం ప్రపంచ రెండో ర్యాంక్‌లో ఉన్న ఆమె టైటిల్ గెలిస్తే నంబర్‌వన్ స్థానాన్ని సవాల్ చేసే అవకాశం ఉంటుంది. ఇద్దరు టాప్ సీడ్లు ఫైనల్లో తలపడుతుండటంతో ఉత్కంఠభరిత పోరు ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్-2 సీడ్లు తలపడటం 2013 తర్వాత ఇదే తొలిసారి. 2013లో సెరీనా విలియమ్స్, విక్టోరియా అజరెంకా ఫైనల్లో పోటీపడ్డారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మళ్లీ అదే తరహా పోరు జరగనుండటంతో ఈ ఫైనల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది

# సంయుక్త మీనన్ బర్త్ డే టీజర్ విడుదల..

## - వీరనారి అవతారం లుక్‌కు ఫిదా అవుతున్న ఫ్యాన్స్!



నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దాదాపు రెండేళ్లుగా షూటింగ్ జరుపుకుని ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఈ రోజు సంయుక్త మీనన్ బర్త్ డే సందర్భంగా 40 సెకన్ల టీజర్ విడుదల చేశారు. ఇందులో వీరనారి పాత్రలో సంయుక్త కనిపించిన తీరు, కత్తి యుద్ధాలు చేసిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఇప్పటివరకు గ్లామర్, ఎమోషనల్ పాత్రల్లో కనిపించిన సంయుక్త.. 'స్వయంభు'లో మాత్రం పూర్తి భిన్నమైన అవతారంలో కనిపించబోతున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. 'స్వయంభు' కథ చారిత్రక నేపథ్యంలో సాగనున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతోంది. రాజ్యాలు, అంతర్యుద్ధాలు, ప్రజలను కాపాడేందుకు జరిగే పోరాటాలు, వీరత్వంతో కూడిన సన్నివేశాలతో సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సంయుక్త పోషిస్తున్న పాత్రకు కూడా కథలో కీలకం కానుంది. చేతిలో కత్తి పట్టుకుని యుద్ధరంగంలో పోరాడుతున్న ఆమె సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరనారి గెటప్‌లో సంయుక్త లుక్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. మరో హీరోయిన్ నభా నటేశ్ కూడా ఈ సినిమాలో యువరాణి పాత్రలో కనిపించనుంది. ఆ మధ్య విడుదలైన టీజర్‌లో ఆమె లుక్ కూడా రాజసం ఉట్టిపడేలా ఉంది. చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా రూపొందించిన సెట్స్, వస్త్రధారణ, పాత్రల లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నిఖిల్ కూడా తన కెరీర్‌లో ఇంతకు ముందు చేయని తరహా పాత్రలో కనిపించనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఉన్నట్లు కనిపిస్తోంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర ఎలా ఉండబోతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. చారిత్రక నేపథ్యానికి భారీ యాక్షన్, విజువల్స్, డ్రామాను జోడించి సినిమాను రూపొందించినట్లు కనిపిస్తోంది.



ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టిన 'బేబి' బ్యూటీ వైష్ణవి చైతన్య..!

# ప్రభాస్ 'ఫౌజీ' వాయిదా?

## 'స్పిరిట్' విడుదలపై పడనున్న ప్రభావం!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల విడుదల తేదీలకు సంబంధించి సోషల్ మీడియాలో తాజాగా రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' సినిమాను తొలుత డిసెంబర్ 3, 2026న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం కారణంగా ఈ చిత్రాన్ని 2027 మార్చికి వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.అయితే ఒకవేళ 'ఫౌజీ' విడుదల తేదీ మార్చికి మారితే, అది ప్రభాస్ ఇతర సినిమాల షెడ్యూల్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటించనున్న భారీ బడ్జెట్ సినిమా 'స్పిరిట్'ను మార్చి 5, 2027న విడుదల చేసేలా ఇదివరకే షెడ్యూల్ ప్రకటించారు. 'ఫౌజీ' డేట్ మారుతుందనే ప్రచారం నేపథ్యంలో 'స్పిరిట్' విడుదల కూడా వాయిదా పడుతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక స్పష్టత లేదు. నిర్మాణ సంస్థల నుంచి తుది నిర్ణయం వెలువడితేనే ఈ డేట్లపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# అలా కనిపించడమే నా లక్ష్యం

కేవలం అందంతో మాత్రమే కాకుండా నటనతో ప్రేక్షకుల మనసుల్ని గెలవాలన్నదే తన లక్ష్యం అంటున్నది కన్నడభామ ఆషికా రంగనాథ్. ఈ గురువారం 'సర్దార్ 2' సినిమా ద్వారా పాన్ ఇండియా ప్రేక్షకులను పలకరించింది ఈ అందాలభామ. పాత్రల ఎంపిక గురించి ఆషికా మాట్లాడుతూ 'సినీరంగంలోకి ప్రవేశించిన రెండుమూడేళ్లకే తెలుగులో అవకాశాలు వచ్చాయిఆ టైమ్‌లో ఎలాంటి పాత్రలను ఎంచుకోవాలో కూడా నాకు తెలియదు. వచ్చిన ప్రతి సినిమాకూ ఓకే చెప్పాను. ఇప్పుడు నాలో పరిపక్వత వచ్చింది. స్టార్ హీరోల పక్కన మెరవడం కంటే, ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటించడానికే ఆసక్తిగా ఉన్నా. కథ విన్నప్పుడు అందులో నా పాత్ర, ప్రేక్షకులపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సినిమాలకు ఓకే చెబుతున్నాను. నటించిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించడమే నా లక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్.




# త్రివిక్రమ్ క్రేజీ ప్లాన్..

## తెలుగులోకి 'హనుమాన్ అంశ్'!




ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా తెరకెక్కిన సంచలన చిత్రం 'హనుమాన్ అంశ్' బాలీవుడ్‌లో కలెక్షన్లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. అయితే ఇంతటి ఘనవిజయం సాధించిన సినిమా తెలుగులోకి రాబోతున్నట్లు తెలుస్తుంది. హిందీ బెల్ట్‌లో ఘన విజయం సాధించి ప్రేక్షకాదరణ పొందిన ఈ చిత్రాన్ని, టాలీవుడ్ ప్రముఖ అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో విడుదల చేసే బాధ్యతలను తీసుకున్నట్లు సమాచారం.ఈ విషయాన్ని చిత్ర నిర్మాత నమ్రతా సింగ్ స్వయంగా వెల్లడించారు. భక్తి, దైవిక అంశాలతో రూపొందిన ఈ బయోపిక్ డ్రామాను తెలుగులోనూ అదే స్థాయిలో విజయవంతం చేసేందుకు త్రివిక్రమ్ చొరవ తీసుకోవడం విశేషం. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ భక్తి చిత్రాలను విశేషంగా ఆదరిస్తుంటారు కాబట్టి, 'హనుమాన్ అంశ్' తెలుగు వెర్షన్‌పై అటు ఆధ్యాత్మిక వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక విడుదల తేదీ వెలువడనుంది.

# డిసెంబర్‌లో వస్తున్న వృషకర్మ



నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకుడు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలబోతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ చిత్రంలో నాగచైతన్య ట్రెజర్ హంటర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన మేకోవర్ సరికొత్తగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉందని, అత్యుత్తమ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్వర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, దర్శకత్వం: కార్తీక్ దండు.

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831